ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 30 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 70 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జూన్1 నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్

మైనర్ వాహనం నడిపితే రూ.25 వేల జరిమానా




● 2లో

# 1200మంది ఫోన్లు ట్యాపింగ్

## మూసీలో హార్డ్‌డిస్కులు - ప్రణీత్‌రావు వాంగ్మూలంలో సంచలనాలు









**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో గత ఎన్నికల పోలింగ్ దాకా ఫోన్ ట్యాపింగ్ చేయడం జరిగిందని నిందితుడిగా ఉన్న మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఇక ఈ వాంగ్మూలంలో ప్రణీత్ రావు అనేక సంచలన విషయాలను వెల్లడించారు.
ఫోన్ ట్యాపింగ్ ఎలా చేశారో వాంగ్మూలంలో చెప్పిన ప్రణీత్ రావు ప్రణీత్ రావు మొత్తం ఫోన్ ట్యాపింగ్ కేసులో 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష నేతలు, జడ్జీలు, కుటుంబ సభ్యులు, మీడియా పెద్దలు, జర్నలిస్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు. వ్యాపారస్తులు ఇలా 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభాకర్ రావు సహాయంతో 17 సిస్టంల ద్వారా, 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ట్యాపింగ్ కొనసాగించాం అన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కోసం ఆ ల్యాబ్ సాయం**

ఎప్పటికప్పుడు సిబ్బందితో టచ్ లో ఉన్నానని, అధికారికంగా మూడు ఫోన్లను ఉపయోగించానని, అనధికారికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు ఫోన్ ట్యాపింగ్ ను మానిటర్ చేశానని ప్రణీత్ రావు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ మిగతా 2లో..

## జూన్ 3 నుంచి బడిబాట





**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో బడిబాట కార్యక్రమాన్ని జూన్ 3 నుంచి 19 వరకు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలతో కూడిన షెడ్యూల్‌ను బుధవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన విడుదల చేశారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంపు కోసం ఉద్దేశించిన బడిబాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను, జిల్లా విద్యాధికారులను కోరారు. షెడ్యూల్ ప్రకారం అంశాల వారీగా బడిబాట నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, డీఈవో, ఎంఈవో, ప్రధానోపాధ్యాయుల బాధ్యతలను శ్రీదేవసేన తెలియజేశారు. బడులు ప్రారంభం కాకముందు ఒక షెడ్యూల్, బడులు ప్రారంభమైన తర్వాత మరో షెడ్యూల్‌తో ఈ విధంగా రెండు వేర్వేరుగా మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి నివాసంలో జయ జయహే

# తెలంగాణ గీతం రికార్డింగ్

**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
జూన్ 2వ తేదీన ఆవిర్భావ దశమ దినోత్సవాల కోసం.. తెలంగాణ సర్వసన్నద్ధమౌతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగే తొలి వేడుకలు కావడం వల్ల దీన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. ఆవిర్భావ మిగతా 2లో..



# బ్రాండెడ్ బీర్ల కొరత..

**ఉత్పత్తిలో మూడో షిఫ్టుకు**
**అనుమతివ్వని ఎక్సైజ్ శాఖ**
**కొత్త బ్రాండ్ల పర్మిషన్ వైపే మొగ్గు**
**సోం'కే కాదు.. టాయిట్,**
**మౌంట్ ఎవరెస్ట్, ఎగ్జోటికాకూ అనుమతి**
**డిమాండ్ ఉన్న వాటి సరఫరా అంతంతే**

**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 357 వైన్ షాపులున్నాయి. వీటిలో రెండు నెలల నుంచి బ్రాండెడ్ బీర్లు దొరకడమే లేదు. వచ్చినా అది అతి తక్కువగానేనల్లగొండ జిల్లాలో కింగ్‌ఫిషర్ బీరుతో పాటు ప్రముఖ బ్రాండ్లకు చెందిన బీర్ల కొరత తీవ్రంగా ఉంది. వేసవిలో అందరూ అధికంగా కోరే కేఎఫ్ లైట్ కోసం జిల్లాలోని మిగతా 2లో..




# కాంగ్రెస్‌తో బంధం శాశ్వతం కాదు

## బీజేపీ ఓటమే మా ప్రస్తుత లక్ష్యం

## ఇండియా కూటమిదే గెలుపు: కేజ్రీవాల్

● 2లో



# అసలు ప్రభుత్వం ఉందా?


## రేవంత్ సర్కారుపై కేటీఆర్ ప్రశ్నల వర్షం



**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పాలనలో రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ బుధవారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా రైతుల ఇబ్బందులను ప్రస్తావించారు. విత్తనాల కోసం రైతులకు ఏమిటీ వెతలు ?? అంటూ కాంగ్రెస్ సర్కారును నిలదీశారు. పర్యవేక్షించాల్సిన వ్యవసాయ మంత్రి ఎక్కడ ? ముందుచూపు లేని ముఖ్యమంత్రి జాడేది ??' అంటూ కేటీఆర్ ప్రశ్నలు మొదలు పెట్టారు. ఎన్నికల ప్రచారంలో మిగతా 2లో..

# కాకతీయ కళాతోరణం.. చార్మినార్ తొలగింపు!

**ఆ రెండు గుర్తులు సామాన్యులపై పెత్తనం చేసే**
**ఆన వాళ్లుగా అభిప్రాయం.. 1969 తొలిదశ ఉద్యమ స్మృతులకు స్థానం**
**పోరాటపటిమ జ్వలించేలా రాజముద్ర.. వ్యవసాయం ప్రతిబింబించేలా ఏర్పాటు**
**సర్వమతాలకు ప్రతీకగా ఒక గుర్తు.. రాష్ట్ర అధికారిక చిహ్నం, గీతం ఖరారు**
**4 గంటలపాటు సీఎం భేటీ.. పాల్గొన్న భట్టి, కోదండరాం, అందెశ్రీ, కీరవాణి**
**చిహ్నంలో మార్పులపై బీఆర్ఎస్ ఆగ్రహం**
**రాష్ట్ర గీతాన్ని తెలంగాణ వారితోనే స్వరకల్పన చేసి పాడించాలని డిమాండ్**
**గతంలో పాడినవారు ఆంధ్రా వ్యక్తే కదా అంటూ కాంగ్రెస్ ఎదురుదాడి**




● 2లో

# 1200మంది ఫోన్లు ట్యాపింగ్

చేయడం కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నామని, అనంత్, శ్రీనివాస్ సహాయంతో రాష్ట్రవ్యాప్తంగా ట్యాపింగ్ చేశామన్నారు. ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వాళ్ళ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నామన్నారు.

ఆయన ఆదేశాలలో ఫోన్ ట్యాపింగ్ ఆపేశాం

పట్టుకున్న డబ్బు మొత్తాన్ని ఎవరికి అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డులలో చూపించామన్నారు. ఇక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు నుండి ఫోన్ ట్యాపింగ్ ను ఆఫ్ చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్ రావు ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాలతో 50కొత్త హార్డ్ డిస్క్ లను తీసుకువచ్చి, పాత వాటి స్థానంలో కొత్త హార్డ్ డిస్క్ లను ఫిక్స్ చేశామని పేర్కొన్నారు.

ఆ డిస్కులు, డేటా అంతా మూసీలో

17హార్ట్ డిస్క్ లలో అత్యంత కీలకమైన సమాచారం ఉండడంతో వాటిని కట్టర్ల సహాయంతో కట్ చేసి ధ్వంసం చేశామని పేర్కొన్నారు. సిడిఆర్ తో ఐడిపిఆర్ డేటా మొత్తాన్ని కూడా కాల్చివేశామన్నారు. ల్యాప్ ట్యాప్ లు, పెన్ డ్రైవ్ లు, హార్ట్ డిస్క్ లలో ఉన్న డేటా మొత్తాన్ని ఫార్మాట్ చేశామని వెల్లడించారు. ఆపై ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ లు, తదితరాలను నాగోల్, ముసరాంబాగ్ సమీపంలోని మూసీనదిలో పారేశాం అన్నారు.

బేగంపేట నాలాలో మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ లు

తాము ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ లు బేగంపేట నాలాలో పారేశామని పేర్కొన్నారు. ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్ళిపోతూ ఫోన్ టాపింగ్ కు సంబంధించిన సమాచారాన్ని ధ్వంసం చేయాలని సూచించారని, ఆయన ఆదేశాలతోనే అలా చేశామన్నారు. ప్రస్తుతం ప్రణీత్ రావ్ వాంగ్మూలంలో పేర్కొన్న సమాచారం తెలంగాణ రాష్ట్రంలో దుమారం రేపుతుంది.

# కాంగ్రెస్‌తో బంధం శాశ్వతం కాదు

న్యూఢిల్లీ, మే 29: కాంగ్రెస్ పార్టీతో తమ బంధం శాశ్వతం కాదని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికే ఈ రెండు పార్టీలూ దగ్గరయ్యాయని చెప్పారు. ఒక ఆంగ్ల టీవీ చానల్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 4న ఆశ్చర్యకరమైన ఫలితాలు రాబోతున్నాయని, ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించబోతోందని తెలిపారు. ఢిల్లీలో కలిసి పోటీచేస్తున్న కాంగ్రెస్, ఆప్ పంజాబ్‌లో మాత్రం విడివిడిగా పోటీ చేయడంపైనా కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. 'కాంగ్రెసతో ఆప్‌ది శాశ్వత వివా హ బంధమేమీ కాదు. బీజేపీని ఓడించడం, ప్రస్తుత పాలకుల నియంతృత్వాన్ని, గూండాయిజాన్నీ అంతమొందించడమే ప్రస్తుతం మా లక్ష్యం. దేశాన్ని కాపాడటమే ఇప్పుడు కీలకం. బీజేపీని ఓడించడానికి ఎక్కడైతే కూటమి కట్టడం అవసరమో అక్కడే ఆప్, కాంగ్రెస్ కలిసి ఉమ్మడి అభ్యర్థులను బరిలో నిలిపాయి. పంజాబ్‌లో బీజేపీకి అసలు ఉనికే లేదు. అందుకే అక్కడ మేం కాంగ్రెసతో కూటమి కట్టలేదు' అని తేల్చిచెప్పారు. పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలనూ తమ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

ఎంతకాలం జైల్లో ఉంచినా తలవంచను

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టు నేపథ్యంలో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని కేజ్రీవాల్ తేల్చిచెప్పారు. 'నేను తిరిగి జైలుకు వెళ్లడం ఇక్కడ ముఖ్యంకాదు. దేశ భవిత ప్రమాదంలో ఉంది. వారు నన్ను ఎంతకాలం జైల్లో ఉంచినా తలవంచను. బీజేపీ కోరుతున్న ఒకే ఒక్క కారణంతో నేను రాజీనామా చేసే ప్రసక్తే లేదు. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నాను. దేశాన్ని కాపాడటానికి జైలుకు వెళ్తున్నందుకు గర్వంగా ఉంది' అని అన్నారు. కేం ద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే గనుక దేశంలోని ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలందరినీ జైల్లో పెడతారని, రష్యా లో పుతిన్ పాలనలాగే మనదేశంలోనూ రాజకీయ పరిస్థితి తయారవుతుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. జైల్లో ఉన్న ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు బీజేపీలో చేరాలని సందేశాలొస్తున్నాయని, ప్రతిఫలంగా వారికి బెయిల్‌ను ఆఫర్ చేస్తున్నారని తెలిపారు.

100 సార్లైనా జైలుకెళ్తా..

దేశం కోసం వంద సార్లైనా జైలుకె ళ్లేందుకు తాను సిద్ధమని కేజ్రీవాల్ బుధవారం పీటీఐ ఇంటర్వ్యూలో తెలిపారు. తాను స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ అడుగుజాడల్లో నడిచేవాడినని చెప్పారు. తాను అవినీతికి పాల్పడ్డాడని వారు(బీజేపీ) అంటున్నా రని, వారి వద్ద ఒక్క ఆధారం కూడా లేదని ఆయన అన్నారు.

కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో నిరాశ

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు బుధవారం సుప్రీం కోర్టులో నిరాశ ఎదురయింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఆ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది.

# బ్రాండెడ్ బీర్ల కొరత..

దుకాణదారులు 100 కార్టన్లకు ఇండెంట్ పెడితే బెవరేజెస్ కార్పొరేషన్ ఇచ్చింది 10 కార్టన్లే.

ఏటా వేసవిలో బీర్లకు భారీ డిమాండ్ ఉంటుంది. సాధారణ రోజుల కంటే దాదాపు రెట్టింపు వినియోగం ఉంటుంది. దానికి అనుగుణంగా ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు రూపొందించుకోవాలి. రెండు షిఫ్టుల్లో జరుగుతున్న బీరు ఉత్పత్తిని మూడు షిఫ్టుల్లో జరిగేలా చూసుకోవాలి. ఇందుకోసం బెవరేజెసలకు అనుమతివ్వాలి. కానీ, ఈ ఏడాది ఎక్సైజ్ శాఖ ఇదేమీ చేయలేదు. ఫలితంగా రాష్ట్రంలో వేసవిలో ఏ జిల్లాలో చూసినా బ్రాండెడ్ బీర్ల కొరత భారీగా ఉంది. మరోవైపు మూడో షిఫ్టులో ఉత్పత్తికి బదులుగా.. కొత్త బ్రాండ్లకు అనుమతి ఇవ్వడంపై దుమారం రేపుతోంది. ఒక్క సోం డిస్టలరీస్‌కే కాక.. మరికొన్ని బ్రాండ్లకూ అనుమతిచ్చినట్లు తాజాగా తేలింది. ఇలా ఇచ్చిన బ్రాండ్లలో టాయిట్ (కర్ణాటక), మౌంట్ ఎవరెస్ట్ (మధ్యప్రదేశ్)తో పాటు హైదరాబాద్‌కు చెందిన ఎగ్జోటికా ఉన్నాయి. మూడు నెలల పాటు కృత్రిమ కొరత సృష్టించి.. దాన్ని సాకుగా చూపి కొత్త బ్రాండ్లకు గేట్లు ఎత్తారని విపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి.

కాగా, ఉమ్మడి ఏపీలో 2012 వేసవిలో బీర్ల కొరత ఏర్పడగా.. 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఇలాంటి పరిస్థితి తలెత్తింది. అసలు వేసవి తొలినుంచే కొరత తీవ్రంగా ఉంది. వాస్తవానికి ఈ సమయంలో ఆల్కహాల్ శాతం తక్కువగా ఉండే కింగ్ ఫిషర్, ఇతర బ్రాండ్‌ల లైట్ బీర్లు ఎక్కువగా అమ్ముడవుతాయి. దీనికితగ్గట్లే మద్యం దుకాణదారులు ఇండెంట్లు పెడతారు. వీటి ఆధారంగా ఎక్సైజ్ శాఖ ఉత్పత్తిదారుల నుంచి సరఫరా చేస్తుంటుంది. అయితే, ఈసారి ఇండెంట్లలో ఐదో వంతు కూడా ఇవ్వలేదు. మరోవైపు వచ్చిన కొద్దిపాటి సరుకును దుకాణదారులు.. బెల్ట్ షాపులకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాల్లో రూ.150-160కి విక్రయించాల్సిన వాటిని బెల్ట్ షాపుల్లో రూ.200 పైగా ధరకు విక్రయిస్తున్నారు. దీనిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ఖజానాకు ఎక్కువ ఆదాయాన్ని అందిస్తుంది. మిగతా నెలలతో పోలిస్తే జనవరి నుంచి మే వరకు ఐదు నెలల్లో ఈ శాఖకు ఆదాయం అధికంగా వస్తుంది.

ఆఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 1.10 నుంచి 1.20 లక్షల బ్రాండెడ్ బీర్లు అమ్ముడవుతుంటాయి. వేసవిలో ఇది 2.40 లక్షలకు చేరుతుంది. కానీ, ఈసారి వేసవికి సంబంధించి అధికారుల ప్రణాళిక లేమి స్పష్టమవుతోంది. రాష్ట్రంలో ప్రముఖ బ్రాండ్లకు సంబంధించి ఆరు ఉత్పత్తి సంస్థలున్నాయి. 8 గంటలకు ఒక షిఫ్టు చొప్పున బీర్ల ఉత్పత్తి జరుగుతుంది. వర్షాకాలం, చలికాలంలో రోజుకు ఒక షిఫ్టు చొప్పున, వేసవి ప్రారంభమైతే రెండు.. డిమాండ్‌ను బట్టి మూడో షిఫ్టుకు అనుమతివ్వాలి. కొన్నేళ్లుగా ఇలానే చేస్తున్నారు. దీంతో బీర్ల తయారీ నిరంతరంగా సాగుతుంది. ఈసారి ఎక్సైజ్ శాఖ రెండు షిఫ్టులకే అనుమతివ్వడంతో డిమాండ్-సరఫరా మధ్య వ్యత్యాసం పెరిగింది. డిమాండ్‌కు సరిపడేలా మూడో షిఫ్టుకు అనుమతి ఇవ్వకపోవడంతోనే లోటు ఏర్పడిందని అర్థమవుతోంది. బ్రాండెడ్ బీర్లు అందుబాటులో లేకపోవడంతో మద్యం ప్రియులు బ్రీజర్ కొనుగోలు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఎన్నడూ లేని స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా బ్రీజర్ విక్రయాలు రెండింతలు పెరిగాయి.

అన్ని జిల్లాల్లోనూ కొరతే..

నిజామాబాద్ జిల్లాలో 102 వైన్ షాపులుండగా.. గతేడాది మే నెలలో 3.30 లక్షల బీర్లు అమ్ముడయ్యాయి. ఎండల తీవ్రతతో ఈ నెలలో కనీసం 4.50 లక్షల బీర్ల డిమాండ్ ఉండగా.. సరఫరా చేసింది మాత్రం 2.32 లక్షలే. నిరుటి కంటే 1.20 లక్షల బీర్లు అదనంగా సరఫరా చేయాల్సి ఉండగా.. 2.18 లక్షల బీర్లు తక్కువగా సరఫరా చేశారు.

సంగారెడ్డి జిల్లాలో 101 వైన్ షాపులు 34 బార్లున్నాయి. నిరుడు మే నెలలో రూ.138 కోట్ల విక్రయాలు జరగగా.. ఈసారి ఆదాయం రూ. 160 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. ఈ నెల 29 వరకు రూ.126 కోట్ల మద్యం మాత్రమే అమ్ముడయింది.

అదిలాబాద్ జిల్లాలోనూ బ్రాండెడ్ బీర్ల కొరత తీవ్రంగానే ఉంది. ముఖ్యంగా కేఫ్ లైట్, స్ట్రాంగ్, ఆల్ట్రా, 5000, నాకౌట్, బడ్‌వైజర్, ఖజురహో సరఫరా అంతంతమాత్రమే. స్టాక్ ఆధారంగా అధికారులు వైన్‌షాపలు, బార్‌లకు సమానంగా పంపిణీ చేస్తున్నారు. టిన్‌లు, చిన్న బీర్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ప్రముఖ బ్రాండ్లకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో.. వచ్చిన వాటిని వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపులకు చేరవేస్తున్నారు.

యాదాద్రి జిల్లాలో 82 మద్యం దుకాణాలు ఉన్నాయి. కేఎఫ్ లైట్, స్ట్రాంగ్, చిన్న బీర్ల కొరత తీవ్రంగా ఉంది, మిగతావి సరఫరా అవుతున్నా డిమాండ్ మేరకు రావడం లేదు. ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని యాజమానులు ఆరోపిస్తున్నారు. బ్రాందీ, విస్కీ, రమ్, వోడ్కా కొన్నిచోట్ల అందుబాటులో ఉంటే.. మరికొన్నిచోట్ల లేదు. జనగామ జిల్లాలో బ్రాండెడ్ బీర్ల కొరత ఉంది. నెల రోజుల నుంచి కింగ్‌ఫిషర్ లైట్, స్ట్రాంగ్, బడ్‌వైజర్, నాకౌట్, 5000లను చాలా తక్కువగా సరఫరా చేస్తున్నారు. లిక్కర్‌లో ఓసీ బ్రాండ్‌కూ కొరత ఉంది. షాపుల యజమానులు ఆర్డర్ పెట్టినప్పటికీ డిపోల నుంచి సరఫరా లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని లిక్కర్ డిపోనకు వస్తున్న బీర్లు దుకాణాల అవసరాలకు సరిపోవడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో గతంలో రెండు రోజులకు 100 కాటన్ల వరకు వస్తుండగా.. ఇప్పుడు 20 కాటన్ లు మాత్రమే వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇదివరకు 20 వేల కేసుల బీర్లు వచ్చేవని.. ఇప్పుడు 400 మాత్రమే వస్తున్నాయని నిర్వాహకులు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో నాలుగు నెలల నుంచి బీర్ల కొరత అధికంగా ఉంది. ఒక్కో షాపులో 35 నుంచి 70 పెట్టెల అమ్మకాలు జరుగుతాయి. అయితే, 30 నుంచి 35 పెట్టెల బీర్లను మాత్రమే మద్యం డిపో నుంచి అందజేస్తున్నారు

## రేవంత్ రెడ్డి నివాసంలో జయ జయహే తెలంగాణ గీతం రికార్డింగ్

దినోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం కొత్త లోగోను ఆవిష్కరించబోతోంది. దీనికోసం రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు.లోగోతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్నీ విడుదల చేస్తారు రేవంత్ రెడ్డి అదే రోజున.
ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గేయంగా ఖరారు చేసింది ప్రభుత్వం. దీనికి ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూర్చుతున్నారు.ఈ గీతానికి మ్యూజిక్ కంపోజింగ్ ఈ మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కీరవాణి చేసారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గేయ రచయిత అందె శ్రీ, అద్దంకి దయాకర్.. తదితరులు ఇందులో పాల్గొన్నారు.

వారికి ట్యూన్లను వినిపించారు కీరవాణి.నేపథ్య గాయకుడు ఎల్ వీ రేవంత్ సహా కొందరు ప్లేబ్యాక్ సింగర్లు.. జయ జయహే తెలంగాణ గేయాన్ని పాడి వినిపించారు. అందెశ్రీ రాసిన గీతం ఇది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం అంటూ సాగుతుంది. అత్యంత ప్రజాదరణ పొందిన ఈ గీతాన్ని ఇదివరకే రాష్ట్ర గేయంగా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర వేడుకలు, తెలంగాణ లిబరేషన్ డే సహా అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ జాతీయ గీతంతో పాటు ఈ పాటను వినిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

## అసలు ప్రభుత్వం ఉందా?

తిరగడం తప్ప..ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా ?? అని మండిపడ్డారు. నిన్న.. ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు..! నేడు.. విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు..!! అంటూ రేవంత్ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు కేటీఆర్.

పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి.. ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలి ?? సాగునీళ్లు ఇవ్వడం చేతకాక పంటలు ఎండగొట్టారు..
ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా ?? తెల్లవారుజామున 4 గంటలకు లైన్ లో నిలబడితే.. సాయంత్రం 4 గంటల వరకూ విత్తనాలు ఇవ్వలేరా ??' అని కాంగ్రెస్ సర్కారును కేటీఆర్ ప్రశ్నించారు.

'గత పదేళ్లపాటు.. 10 నిమిషాల్లో అందిన విత్తనాలు.. 10 గంటలపాటు పడిగాపులు పడినా అందించలేరా ?? రంగారెడ్డి నుంచి.. కామారెడ్డి దాకా..
రైతులకు ఏమిటీ కష్టాలు.. ఇంకెన్నిరోజులు ఈ కన్నీళ్లు.. దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ.. అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా ??' అని కేటీఆర్ మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..?విత్తనాల కోసం రైతులకు ఏమిటీ వెతలు ??పర్యవేక్షించాల్సిన వ్యవసాయ మంత్రి ఎక్కడ ?ముందుచూపు లేని ముఖ్యమంత్రి జాడేది ??ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్పు..ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా ??నిన్న.. ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు%ళా 'బీఆర్ఎస్ పాలనలో పండుగలా సాగిన వ్యవసాయాన్ని అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆగం చేస్తారా ?? ఇప్పటికైనా.. సరిపడా విత్తనాల స్టాక్ తెప్పించండి..! బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా కళ్లెం వేయండి..!! కాంగ్రెస్ వచ్చింది.. కాటగలిసినం అంటున్న.. అన్నదాతలను ఇంకా అరిగోస పెట్టకండి..!! లేకపోతే.. రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని..కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదు..!!' అని కేటీఆర్ హెచ్చరించారు.

## జూన్ 3 నుంచి బడిబాట

మార్గదర్శకాలను వెల్లడించారు.

కలెక్టర్లదే ప్రధాన పాత్ర
బడిబాట నిర్వహణకు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, వెల్ఫేర్ డిపార్టుమెంట్, జిల్లా మహిళా సమాఖ్యలతో కలిసి ఈ నెల 30 లోపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించాలి. జిల్లా స్థాయిలో అన్ని పంచాయతీల వారీగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో బడిబాట నిర్వహించాలి. ఇందులో భాగంగా జూన్ 10 లోపు ఒక యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్‌బుక్‌లను పంపిణీ చేయాలి.
బడిబాట కార్యక్రమాలు
అర్హత ఉన్న అంగన్‌వాడి పిల్లలను సమీపంలోఉన్న ప్రాథమిక బడిలో ఒకటో తరగతిలో చేర్పించాలి.
బడి బయట పిల్లలను గుర్తించాలి. అలాగే డ్రాపౌట్స్, బడికి పోని పిల్లలు, చాలాకాలంగా స్కూల్‌కు హాజరుకాని వారిని గుర్తించి బడిలో చేర్పించాలి. ఈ విషయంలో ఉమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల సహాయం పొందాలి.
బాల కార్మికులను గుర్తించి, వారిని సం బంధిత బడిలో చేర్పించాలి.
జూన్ 8 లోపు ఆన్‌లైన్ ప్రమోషన్ చేయాలి.
జూన్ 12 నుంచి 19 వరకు బడుల పున:ప్రారంభ సమయంలో తల్లిదండ్రులకు స్వాగతం పలకాలి. కమ్యూనిటీ అండ్ ప్రజాప్రతినిధులు సంప్రదాయక పద్ధతుల్లో బడిబాట నిర్వహించాలి.

## కాకతీయ కళాతోరణం.. చార్మినార్ తొలగింపు!

**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం ఖరారైంది. రాష్ట్ర గీతం రూపకల్పన పూర్తయింది. ఈ రెండు అంశాలపై బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుదీర్ఘ కసరత్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరామ్, రాష్ట్ర చిహ్నాన్ని రూపొందిస్తున్న రుద్ర రాజేశం తదితరులతో సమావేశమై చర్చించారు. ప్రస్తుతం ఉన్న చిహ్నంలో పలు మార్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా.. ప్రస్తుత చిహ్నంలోని కాకతీయ కళాతోరణం, చార్మినార్ గుర్తులను తొలగించారు. కాకతీయుల కాలం అనగానే తెలంగాణ ప్రజలకు సమ్మక్క-సారలమ్మ దేవతలే గుర్తుకువస్తారని, కాకతీయులతోనే సమ్మక్క-సారలమ్మలు పోరాడారనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇక చార్మినార్ అనగానే సామాన్యులను అణచివేసిన నవాబులు గుర్తుకువస్తారని, అందుకే రాష్ట్ర చిహ్నంలో ఈ రెండు గుర్తులను తొలగించాలని నిర్ణయించారు.
అదే సమయంలో కొన్ని కొత్త అంశాలను చిహ్నంలో చేర్చనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969లో తొలిదశ ఉద్యమం జరిగిందని, నిజానికి తెలంగాణ అనే భావానికి తొలిదశ ఉద్యమమే బీజమని, కానీ.. ఆ ఉద్యమ స్ఫురణకు ఆనవాళ్లు ప్రస్తుత చిహ్నంలో కనిపించడంలేదని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అందుకే నాటి ఉద్యమ స్మృతులను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం ఉండాలని నిర్ణయించారు. అదే విధంగా సర్వమతాలకు చిహ్నంలో ప్రాధాన్యం కల్పించారు. తెలంగాణ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం, ప్రజల జీవనాధారం పాడి పంటలు అయినందున.. చిహ్నంలో రైతాంగం ప్రతిబింబించేలా కూడా ఉండాలనే అభిప్రాయం వ్యక్తమైంది. దాంతో దీనిని కూడా చేర్చాలని నిర్ణయించారు. ఇక దేశానికి గర్వకారణమైన అశోకచక్రాన్ని యథాతథంగా ఉంచాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రునాయక్, గండ్ర సత్యనారాయణ, శాసనమండలి సభ్యుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బలరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.
రెండు వెర్షన్‌లతో రాష్ట్ర గీతం ఖరారు..!
తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పనపైనా కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, రాష్ట్రఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులు ప్రార్థనా గీతంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రారంభ గీతంగా ఆలపించేందుకు అనువుగా 2.30 నిమిషాల నిడివితో ఒక వెర్షన్, 13:30 నిమిషాల నిడివితో రూపొందించిన రెండో వెర్షన్ రికార్డును సంగీత దర్శకుడు కీరవాణి వినిపించారు. ఇంతకుముందు సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచలనకు అనుగుణంగా రెండు వెర్షన్‌లలో చేసిన మార్పులు, చేర్పులతో గీతాన్ని రూపొందించారు. రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతాన్ని జూన్ 2న నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరించనున్నారు.
రాజముద్రపై రగడ
తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులు, రాష్ట్ర గీతం ఆవిష్కరణపై రగడ మొదలైంది. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రాష్ట్ర చిహ్నంలో ప్రజల ఆలోచనలు, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ప్రకటించారు. ఆ మేరకు పలు మార్పులు చేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. అయితే రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేసినా, తెలంగాణ గీతాన్ని ఆంధ్రకు చెందిన సంగీత దర్శకునితో స్వరకల్పన చేయించినా సహించేదిలేదని బీఆర్ఎస్ నేతలు హెచ్చరిస్తున్నారు. చిహ్నంలో కాకతీయ కళాతోరణం గుర్తును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ తదితరులు బుధవారం వరంగల్‌లో నిరసనకు దిగారు. ఓరుగల్లు పౌరుషమేంటో చూపిస్తామని హెచ్చరించారు.
ఇక అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని తెలంగాణ వారితోనే స్వరకల్పన చేసి పాడించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ విమర్శలపై కాంగ్రెస్ ఎదురుదాడి ప్రారంభించింది. 2004లో తొలిసారి ఈ పాటను గాయకుడు రామకృష్ణతో కేసీఆర్ రికార్డు చేయించారని, రామకృష్ణ ఆంధ్రాకు చెందిన వ్యక్తే కదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా.. యాదగిరిగుట్ట పునరుద్ధరణ పనులను ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయికి అప్పగించారని, ఆయన కూడా ఆంధ్రా ప్రాంతానికి చెందినవారే కదా? సచివాలయ నిర్మాణ పనులను కూడా మధ్యప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టు కంపెనీకి అప్పగించారు కదా? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా వేరే ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్‌తో చేయించారు కదా? అని కాంగ్రెస్ నేతలు తిప్పికొడుతున్నారు. పాట రికార్డు అయ్యాక చివరలో ఈ రాద్ధాంతం చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర చిహ్నంలో కాకతీయ తోరణాన్ని తొలగిస్తే కదనమే..
బీఆర్ఎస్ నేతలు వినోద్, సారయ్య, రాకేశ్
కాకతీయ తోరణం వద్ద నిరసన

మట్టెవాడ (వరంగల్): రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణాన్ని తొలగిస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నేతలు బి.వినోద్‌కుమార్, బస్వరాజు సారయ్య, ఏనుగుల రాకేశ్ హెచ్చరించారు. పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని.. అవసరమైతే న్యాయపోరాటానికి దిగుతామన్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ తూర్పు నియోజక వర్గం పరిధిలోని ఖిలావరంగల్‌లో కాకతీయ కళాతోరణం వద్ద వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన రాష్ట్ర చిహ్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు. కళాతోరణాన్ని తొలగిస్తే కాకతీయ పౌరుషాన్ని చూపుతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమైక్యవాదని, సమైక్య శక్తులు ఆడించినట్లు ఆడుతున్నారని మండిపడ్డారు. సుపరిపాలన, పాడిపంటలకు, ప్రజా సంక్షేమానికి కాకతీయుల పరిపాలన పెట్టింది పేరన్నారు. స్థానిక పురావస్తు శాఖ అధికారుల ఫిర్యాదుతో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు ఖిలావరంగల్‌కు చేరుకొని నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలను బయటకు పంపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఆందోళన చేసినందుకు వారిపై కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

## జూన్1 నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్

**హైదరాబాద్, మే 29 (అక్షరం న్యూస్)**
రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. జూన్ 1నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. అతివేగంతో వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.1000 నుంచి రూ.2000 వరకు ఫైన్ విధిస్తారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమానా వేస్తారు. మైనర్ వాహనం నడిపితే రూ.25వేలు ఫైన్ విధించటంతో పాటు మైనర్‌కు 25ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు. జూన్ 1నుంచి డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేదు. డ్రైవింగ్ స్కూల్‌కు వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందవచ్చు.

# కాచన పల్లి అమరవీరుల, ఆశయ సాధనలో అంకితం అవుదాం...

గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ...



**మహబూబాబాద్ /గార్ల /మే 29/అక్షరం న్యూస్...**

భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రక్త తర్పణ చేసిన కాచన పల్లి అమరవీరుల ఆశయ సాధనలో అంకితం అవుదామని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కాచన పల్లి అమరవీరుల 33 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి కాచనపల్లి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌని ఐలయ్య మాట్లాడుతూ, రాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయిస్తుందనటానికి సజీవ ఉదాహరణే గౌందిగూడెం, కాచన పల్లి లలో చేసిన బూటకపు ఎన్కౌంటర్లని, ఆ ఎన్కౌంటర్లో వృద్ధుడిగా ఉన్న కోటన్న, గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉన్న చింతా లక్ష్మి, టేకులపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఉన్న నోముల పరశురాములు, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఉన్న నంబూరి సీతారామారావు, గర్భవతి అయిన తన భార్య సుశేనా లను అత్యంత కిరాతకంగా, దుర్మార్గంగా చిత్రహింసలకు గురి చేసి చంపారని ఆవేదన వ్యక్తం



చేశారు. కాచనపల్లి ఎన్కౌంటర్ జరిగి 33 ఏళ్ళు అవుతున్నా ఇప్పటికీ తమ త్యాగాలు మన బాధ్యతను గుర్తు చేస్తున్నాయని అన్నారు. అంతకంటే ముందు, 1969లో ఇదే రోజున నక్సల్బరీ పొలికేకతో ముందుకొచ్చిన భారత విప్లవోద్యమ తొలి అమరులు బత్తుల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, బిజ్జ వెంకన్న లను కూడా బూటకపు ఎన్కౌంటర్లో రాజ్యం హత్య చేసిందని తెలిపారు. త్యాగానికి కొలమానం బలిదానం మాత్రమేనని, ఆ కోవలోకి కాచినపల్లి అమరవీరులు, గౌందిగూడెం అమరవీరులు, ముస్కీ, లడాయి గడ్డ, రోల్లగడ్డ, అనేకమంది అమరవీరులు వస్తారని కీర్తించారు. ఇటువంటి త్యాగాలతో దేశ విముక్తిని వారు కోరుకున్నారని, ఈ విముక్తి కోసం జరిగే పోరులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాల్సిన సందర్భం ఆసన్నమైందని తెలిపారు. విప్లవద్యమంలో అమరులైన కాచన పల్లి అమరవీరులకు, గౌందిగూడెం అమరవీరులకు విప్లవ జోహార్లు తెలియజేశారు. అమరుల ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం,పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బీరెడ్డి సంగన్న, కూనూరి యుగేందర్, జర్రిపోతుల బుచ్చయ్య, వీరబోయిన ఐలయ్య,ఏనుగుల మురళి, కొదుమూరి నాగేశ్వరరావు, చల్ల సత్యం, సోమారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



**మెదక్ బ్యూరో, చేగుంట, మే29(అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా చెగుంట మండలం పెద్ద శివునూర్ గ్రామానికి చెందిన తలారి వెంకటేష్ ఇటీవల పేరాల్సిస్ సోకి మంచాన పడి లేవలేకుండా ఉన్నాడు.ఈ విషయం తెల్సుకున్న చందాయిపేట్ తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తన ఉదారత చాటారు. తలారి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచి తినడానికి బియ్యం, కిరాణా సామాను, ఆర్థిక సహాయం అందజేసి మానవీయ కోణంలో ఉదారత చాటారు. గత ఐదు ఆరు ఏళ్ల నుంచి చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజ్ తన ఉదారతం చాటుతూ నిరుపేద అమ్మాయిల వివాహానికి పుస్తే మట్టేలు, పెళ్లి చీర బట్టలు, బియ్యము అందజేయడం జరుగుతుంది. అంతేకాకుండా నిరుపేద ఇళ్లలో ఎవరైనా మరణిస్తే దశదినకర్మకు ఆర్థిక సాయంతో పాటు తినడానికి బియ్యం అందజేసి వారి యొక్క మంచితనాన్ని చాతుతున్నారు. ఇంత చేస్తున్న బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ కుటుంబాన్ని పరిసర గ్రామాల ప్రజలు నిండు మనస్సు తో సర్పంచ్ దంపతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ప్రజలు దీవిస్తున్నారు. వారికి ప్రజల దీవెనే శ్రీరామరక్షగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం ఆంజనేయులు, ఆకుల కుమార్, తలారి అశోక్, బోల్లేబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 లోపు పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్

**పెద్దపల్లి, ప్రతినిధి మే -29 అక్షరం న్యూస్**

జూన్ 3 లోపు పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన వ్యక్తుల నుంచి పద్మ పురస్కారాల కోసం జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయం పెద్దపెల్లి జిల్లా వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆర్ట్ ,సాహిత్యం,విద్య,క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ప్రజావ్యవహారాలు, పౌర సేవ, వాణిజ్య పరిశ్రమలు తదితర వాటిలో చేసిన కృషిని, సాధించిన లక్ష్యాలను 800 పదాలు మించకుండా https//padmaawards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తును చేసుకోవాలని అన్నారు.ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో 4 సెట్స్ లను జూన్ 3వ తేదీలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూం నెంబర్ 225 జిల్లా యువజన క్రీడా శాఖ వారి కార్యాలయంలో అందజేయాలని, పూర్తి వివరాలకు http//padmaawards.gov.in వెబ్ సైట్ ని సందర్శించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విత్తనాలు, ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏ డి ఏ లక్ష్మీనారాయణ

### డీలర్లు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్, రిజిస్టర్ ఉపయోగించాలి షాపులలో రైతువారి వివరాలు నమోదు చేయాలి

**మహబూబాబాద్ /గార్ల /మే 29/అక్షరం న్యూస్...**

వానకాలం సీజన్ ప్రారంభం అవుతున్న క్రమంలో మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలంలోని,బయ్యారం మరియు కొత్తపేట గ్రామాల్లో మహబూబాబాద్ ఏ డి ఏ (డివిజనల్ ) ముప్పిడి లక్ష్మీ నారాయణ ఆకస్మికంగా విత్తన షాపులను తనిఖీ చేయడం చేశారు.తనిఖీలో భాగంగా ధరల పట్టిక ,స్టాక్ బోర్డ్ ,స్టాగ్ రిజిస్టర్ క్యాష్ బిల్ మరియు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ అన్నిటిని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బయ్యారం, మదిన ట్రేడర్స్ మరియు బిస్మిల్లా ట్రేడర్స్ షాపులలో పరిశీలించారు.ఎరువులు, విత్తనాల షాపులలో రైతు వారి వివరాల రిజిస్టర్ ఉపయోగించాలని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే షాపు యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కొత్తగా రైతు వివరాల రిజిస్టర్ ప్రవేశపెట్టడం జరిగినదని,అందువలన విత్తన షాప్ యజమాలు ఏడీఏ రెండు రోజులే సమయం ఇచ్చినందువల్ల రెండో రోజుల్లో రిజిస్టర్ తెచ్చుకొని పకడ్బందీగా రోజువారి విధిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏడీఏ వెంట బయ్యారం ఏవో బానోత్ రాంజీ కూడా పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు, జిలుగు సీడ్స్, అందుబాటులో ఉంచాలి...!

### సిపిఎం పార్టీ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 29 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో వానాకాలం సమీపిస్తున్న వేళ రైతాంగానికి సరిపడా ఎరువులు, కల్తీ లేని పత్తి విత్తనాలు, జిలుగు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి రైతులకు అందుబాటులో ఉంచాలి. అలాగే లైసెన్సు లేకుండా గ్రామాల్లో చలామణి అవుతున్న వ్యాపారస్తులపై నిగా పెట్టాలని ఎప్పటికప్పుడు రైతులకు తోడ్పాటు అందించే విధంగా తక్షణమే ప్రభుత్వ పాలన యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలని ప్రతి ఫర్టిలైజర్ షాపుల మీద నిగా ఉంచాలని అధిక ధరలకు విక్రయిస్తున్న షాపులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, మరియు రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మరియు రైతులు పొత్తూరి నర్సయ్య, దాసరి జగన్, లచ్చయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకిరీమెట్లలో రుద్రాభిషేకం...


### హాజరైన ప్రముఖులు





**మెదక్ బ్యూరో, శివ్వంపేట, మే29(అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా శివ్వంపేట్ మండలం చిన్న గొట్టిముక్ల గ్రామ పరిధిలోని చాకరిమెట్ల అరణ్యంలో కొలువైన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ జగద్గురు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వారు ఆదేశానుసారము ఆంజనేయ శర్మ పంతులు ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం రుద్రాభిషేకం లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు అర్చనలు హెూమం కార్యక్రమంలో.... పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముధిరాజ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి,మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, శివ్వంపేట్ మండలం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ రుస్తుంపెట్ ఎంపిటిసి అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంఘసేవ గ్రహీత గంగాధర్,నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,మోహన్ దాస్,యుత్ కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం.

### డీఈఓ గోవిందరాజులు.



**నాగర్ కర్నూల్ మే 29 ( అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం బడిఈడు పిల్లలను బడుల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదును పెంచడం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల పరిధిలో జూన్ 3 నుంచి జూన్ 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు బుధవారం తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 19వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఎన్రోల్మెంట్డ్రైవ్ను చేపడుతామని చెప్పారు. జూన్ 12 నుంచి బడులు పునఃప్రారంభమవుతాయని, ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో బడులను తెరువాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి ప్రభుత్వ బడిపై వారికి భరోసా కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, లేబర్, వైద్య ఆరోగ్య, అన్ని సంక్షేమ శాఖలు, మహిళా సమైక్య సంఘాలతో సమన్వయం చేసుకుంటూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, పాఠశాల విద్యార్థుల గత విజయాలను వివరించి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారుఅంగన్వాడీ టీచర్లతో ప్రత్యేకంగా మాట్లాడి.. పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని చెప్పారు. గ్రామస్థాయిలో అందరినీ బడిబాటలో భాగస్వామ్యం చేయాలన్నారు.బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు.బడిబాట కార్యక్రమంలో నిర్వహించాల్సిన రోజు వారిగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని డిఇఓ గోవిందరాజులు సూచించారు.

## ఎంపీటీసీ చొరవతో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 29 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్ పెల్లి ప్లాట్స్ లో గత కొంతకాలంగా విద్యుత్ ఓవర్ లోడ్ తో పదే పదే కరెంటు పోవడంతో అక్కడున్నటువంటి గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.ఈ విషయం పన్నూర్ ఎంపీటీసీ చిందం మహేష్ దృష్టి కి తీసుకురాగా వారు రామగిరి మండలం నపీడీసీల్ ఏ ఈ మహేందర్ రెడ్డి కి వకీల్ పెల్లి ప్లాట్స్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వివరించి మూడు కొత్త ట్రాన్స్ఫారాలు శాంక్షన్ చేపించాలని చిందం మహేష్ ఏ ఈ కోరడం జరిగింది.వారు వెంటనే స్పందించి మూడు కొత్త ట్రాన్స్ఫారాలు శాంక్షన్ చేపించి బుధవారం బిగించడం జరిగింది. దీనితో వకీల్ పెల్లి ప్లాట్స్ లో విద్యుత్ సమస్యలను పరిష్కారం జరిగింది. విద్యుత్ సమస్యలను తెలియజేసిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎంపీటీసీ చిందం మహేష్ కి, నపీడీసీల్ ఏ ఈ కి వకీల్ పెల్లి ప్లాట్స్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

## జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 29 అక్షరం న్యూస్ :**

రాష్ట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మ దిన వేడుకలను విజయవంతం చేయాలని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పబ్బాతి రాధా రెడ్డి కోరారు. మే 30 న ఆయన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సెంటినరీ కాలని లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆయా గ్రామలలో కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్నేషనల్ ర్యాంక్స్ సాధించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి టౌన్ మే 29 అక్షరం న్యూస్**

ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ బెంగుళూరు వారు ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ లో గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు అల్లాడి నవదీప్ ఇంటర్నేషనల్ 57 వ ర్యాంక్ పెద్ది సాయి తేజ ఇంటర్నేషనల్ 76 వ ర్యాంక్ ఎం డి రెహాన్ ఇంటర్నేషనల్ 78 వ ర్యాంక్ సాధించి కాంస్య పతకాలు సాధించగా సముద్రాల అభినవ్ ఇంటర్నేషనల్ 92 వ ర్యాంక్ చాట్ల శ్రీమాన్ ఇంటర్నేషనల్ 111 వ ర్యాంక్ మరియు 8 వ తరగతికి చెందిన ఉట్నూర్ చక్రిక ఇంటర్నేషనల్ 58 వ ర్యాంక్ సాధించగా వారికి పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యుత్తమ ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించి మన పెద్దపల్లి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన విద్యార్థులు మన జిల్లాకే గర్వకారణం అని మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం విద్యను బోధించడం మాత్రమే కాకుండా ఇలాంటి జాతీయ అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించి వారికి పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించేలా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో మావిద్యార్థులు అత్యుత్తమ ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం గర్వకారణమని ర్యాంకులు సాధించిన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పాల్గొన్నారు.

## గుట్కా పై పోలీసుల ఉక్కుపాదం

**మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /మే 29/అక్షరం న్యూస్:-**



కొత్తగూడ, గంగారం మండల కేంద్రంలో ప్రభుత్వ నిషేధిత పొగాకు మత్తు సంబంధిత అంబర్, గుట్కా వ్యాపారులపై పోలీసుల దాడులు నిర్వచించారు.
మండలంలో గుట్కా అమ్మకాలు చేస్తున్న పక్కా సమాచారం అందుకొన్న గూడూరు సి ఐ బాబురావు స్థానిక పోలీస్ అధికారులు,ఎస్సై దిలీప్ తమ సిబ్బందితో కలిసి మూకుమ్మడి మెరుపు దాడులు నిర్వహించి అంబర్ బ్యాగులను, గుట్కాలను స్వాదీనపరుచుకొని కేసులు నమోదు చేశారు.
అదే విధంగా మండల కేంద్రానికి వ్యాపారి గోడౌన్ లో సైతం దాడులు నిర్వహించి భారీ మొత్తంలో అంబర్, గుట్కా, ప్యాకెట్లను స్వాద్వీనం చేసుకొని అమ్మకం దారులపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గణపతి, భరత్, వంశిలు పాల్గొన్నారు.

## బాలవికాస్ వాటర్ ప్లాంట్ లో నిధులు గోలుమాల్...?



**శంకరపట్నం/ కరీంనగర్/మే 29 (అక్షరం న్యూస్)**
శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో బాలవికాస్ ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆగస్టు 23వ తేదీన వాటర్ ప్లాంట్ బాల వికాస్, గ్రామప్రజల సమన్వయంతో ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా రూ.166000 అందించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రూ.లక్ష తో షెడ్డు నిర్మించినట్లు బాలవికాస్ సూపర్వైజర్ సంపత్ ను వివరణ అడగగా తెలిపారు. బాలవికాస్ యజమాన్యం 70 వేల తో మిషనరీ అందించారు. వాటర్ ప్లాంట్ లో దాదాపు రూ.50 వేల వరకు గోల్మాల్ జరిగినట్టు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పడిన గత ఆగస్టు నెలలో 143 కార్డులు,నేటి నెల వరకు 175 కార్డులు గ్రామ ప్రజలు తీసుకున్నారు. ఒక్కొక్క కార్డుకు రూ.500 రుసుము చెల్లించారు. వాటర్ కార్డు రీఛార్జ్ డబ్బులు, ఫిల్టర్ రిపేర్ అయినా రికార్డులు, వాటర్ లో లిక్విడ్ వేస్తున్న రికార్డులు నమోదు చేయడం లేదని విశ్వసనీయ సమాచారం.బాల వికాస్ అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలు వాటర్ ప్లాంట్ పై కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల పై జాయింట్ అకౌంట్ తీయాలని అలనాడు గ్రామ ప్రజల సమక్షంలో అధికారులు తెలిపారు.వాటర్ ప్లాంట్ ఏర్పడి నేటికీ 9 నెలలు గడిచిన జాయింట్ అకౌంట్ తీయకపోవడంతో డబ్బులు ఇంత జమ అయినవి?ఎంత ఖర్చయినవి! అడిగే నాథుడు కరువయ్యాడని గ్రామ ప్రజలు అక్షరం ప్రతినిధికి తెలిపారు. బాల వికాస్ ఉన్నత అధికారులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు. పూర్తి వివరాలు మరో కథనంలో అక్షరం దినపత్రికలో ప్రచురించబడుతుంది.

## మండుటెండల్లో విత్తనాల కోసం బారులు..

ఆదిలాబాద్: మార్కెట్ లో పత్తి విత్తనాల కోసం రైతులు రెండో రోజు మండుటెండల్లో పడరాని పాట్లు పడ్డారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన రైతులు ఉదయం నుండే విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. మంగళవారం ఆదిలాబాద్ లోని పలు దుకాణాల వద్ద తోపులాటలు.. సల్ప ఉద్రి క్తతలు తలెత్తిన నేపథ్యంలో ఇవాళ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, వ్యవసాయ అధికారులతో కలిసి విత్తన దుకాణాల్లో రికార్డులు పరిశీలించారు.

వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ఆరోపణల మేరకు జిల్లాకు వచ్చిన విత్తనాల స్టాక్ గురించి.. ఇప్పటివరకు రైతులకు విక్రయించిన విత్తనాల సంచుల గురించి ఆరా తీశారు. రైతులకు డిమాండ్ ఉన్న ..రాశి %-% 659 రకం విత్తనాలను రెండు, మూడు రోజుల్లో తెప్పిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు..
అదిలాబాద్ విత్తనాల మార్కెట్ లో పత్తి విత్తనాల కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో జిల్లా ఎస్పీ గౌస్ అలం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఒక్కో వ్యక్తికి రెండు పత్తి సంచులు ఇప్పించేలా చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి అన్ని విత్తనాలు దుకాణాల వద్ద రైతుల పరిస్థితి పై ఆరాతీసి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.
మరో రెండు రోజుల్లో 30 వేల బ్యాగులు.. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య
పత్తి రైతులకు అవసరమైన రాశి కంపెనీకి చెందిన 47 వేల పత్తి సంచులు విక్రయించడం జరిగిందని, రెండు రోజుల్లో 20000 బ్యాగులు అదనంగా తెప్పిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి విత్తనాల కొరత లేకుండా కంపెనీలతో సంప్రదిస్తున్నారని తెలిపారు. గత ఏడాది రాశి కంపెనీ విత్తనాల బ్యాగులు లక్షా పది వేలు అందించామని,ఈసారి 1,20,000 పత్తి విత్తనాల సంచులు అందించేలా ప్రణాళిక రూపొందించుకున్నామని తెలిపారు.
విత్తనాల కొరత పై బిఆర్ఎస్ నిరసన..
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యను పట్టించుకోకుండా విత్తనాల సరఫరాలు వైఫల్యం చెందిందని నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అదనపు కలెక్టర్ శ్యామల దేవికి వినతిపత్రం సమర్పించారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
వ్యవసాయ శాఖ కమిషనర్, మంత్రికి ఎమ్మెల్యే వినతి
అదిలాబాదులో పత్తి రైతులు పత్తి విత్తనాల కొరతతో ఇబ్బందులకు గురవుతున్నారని, యుద్ధ ప్రాతిపదికన రాశి కంపెనీ విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, కమిషనర్ రఘునందన్ రావుకు విన్నవించారు. ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతుల సమస్యలు విత్తనాల కొరత గురించి వినతి పత్రాలను సమర్పించారు.



## ఫోన్ ట్యాపింగ్‌పై సీఎం మౌనం ఎందుకు

### బీజేపీ ఎంపీ లక్ష్మణ్



తెలంగాణలోని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడే అన్నారు. కాంగ్రెస్ హైకమండ్ ఆదేశాలతో రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారా అని అనుమానాలు వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలపై సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కేసీఆర్ తన కూతురు కవితను లిక్కర్ స్కామ్ కేసు నుంచి తప్పించేందుకే ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. ఢిల్లీ పెద్దలను ఇరికించి తన కూతురుని లిక్కర్ స్కామ్ కేసు నుంచి బయట పడేయాలని కేసీఆర్ చూశారన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు గతంలోని కేసీఆర్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని లక్ష్మణ్ ప్రశ్నించారు.

## పత్తి విత్తనాల కొరత లేకుండా చూడాలి..

### సీఎస్ ను కలిసిన ఎమ్మెల్యేలు



అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో రైతులకు అవసరమయ్యే పత్తి విత్తనాలు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధ ప్రాతిపదికన విత్తనాలు సమకూర్చాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదులోని సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని కలిసి అదిలాబాద్ జిల్లా పత్తి రైతుల సమస్యలు విన్నవించారు.

రాశి 659 రకం విత్తనాలపై రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నందున యుద్ధప్రాతిపదికన రెండు లక్షల 50 వేల విత్తనాల సంచులను వెంటనే పంపించి రైతుల సమస్యలు తీర్చాలని కోరారు. కల్తీ విత్తనాల వ్యాపారాన్ని పకడ్బందీగా అరికట్టి, మహారాష్ట్రకు విత్తనాలు తరలించకుండా, బ్లాక్ మార్కెట్ సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తి విత్తనాల సమస్యపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించిందని వెంటనే విత్తనాలు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యేలు తెలిపారు.

## రాష్ట్ర కొత్త లోగో రూపకల్పనపై రేవంత్ సమీక్ష



కళాకారుడు రుద్ర రాజేశం రూపొందించిన తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నం నమూనాపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రాచరిక గుర్తులను చెరిపేస్తూ.. ప్రజాస్వామ్యం, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా కొత్త లోగోను తయారు చేసే దిశగా కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అందుకోసం 12 నమూనాలు తయారు చేయించారు. ఈ విషయమై ఇటీవల సీపీఐ, సీపీఎం నేతలతో పాటు ఉద్యమకారులు, పార్టీ నేతలు, కొందరు అధికారులతోనూ సీఎం చర్చించారు.

ప్రస్తుత చిహ్నంలోని కాకతీయ కళా తోరణాన్ని తొలగించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్న చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులను కొనసాగిస్తూనే.. పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా మరో గుర్తు పెట్టాలని కొన్ని రోజులుగా పలువురు సూచించారు. రెండ్రోజుల క్రితం రుద్ర రాజేశంతో చర్చించిన సీఎం కొన్ని మార్పులను సూచించారు. దానికి అనుగుణం చేసిన తుది రూపంపై సీఎం చేసిన సమీక్షలో రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు. సిద్ధమైన నూతన లోగోను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆవిష్కరించనున్నారు. అమరవీరుల పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంను అనుసరించాలి

### మంత్రి సీతక్క

సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంను అనుసరించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈరోజు హైదారాబాద్ కొంపెల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ ను దర్శించుకున్న మంత్రి.. అనంతరం మాట్లాడుతూ%ూ% ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు.
అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### బత్తుల వెంకటేశ్వర్లు వ్యకాస



**బూర్గంపాడు మే 29 (అక్షరం న్యూస్)**
బూర్గంపాడు మండల పరిధి లో కృష్ణసాగర్ ఎస్సీ కాలనీకి చెందిన ఉపాధి కార్మికులు చెరువులో ఉపాధి పని చేస్తున్న సందర్భంగా బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్న ఆ ప్రాంతాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ఈ సందర్భంగా వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన రోజు కూలి 300 రూపాయలు ఇవ్వాలని, ఎర్రటి ఎండలో కాలుతున్న మంచి మీరు తాగుతూ పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు కొలతలు పేరుతో తక్కువ వేతనం ఇస్తున్నారని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఇప్పటికే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం ఫలితంగా మంచినీళ్లు పని ప్రాంతంలో టెంట్లు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉపాధి కార్మికులకు 12000 ఇవ్వాలని, స్థలం లేని వారికి 5లక్షలు, స్థలమిచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, స్థలం ఉన్న వారికి 5లక్షలు ఇవ్వాలని, మహిళలకు 2500 నెలకు ఇవ్వాలని ,పింఛన్లు 4000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిమ్మిడి ఉమా, కాకర్ల పాగిరియ్య, మోత్కూరి దాసు, ఎల్జీల కల, బెజ్జం రాణి, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని రైతు మృతి

**ఖమ్మం, మే 29 (అక్షరం న్యూస్)**



మండలంలోని అంజనాపురం గ్రామంలో లారీ ఢీకొట్టి ఓ రైతు మృతి చెందిన ఒక సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు వివరాల ప్రకారం అంజనాపురం నుంచి మిట్టపల్లి వైపు ఆవుని తీసుకొని వెళ్తుండగా వెనక వైపు నుంచి అతి వేగంగా వచ్చిన లారీ రైతును అనుమాలు రాజా (54)ను ఢీకొట్టడంతో రెండు కాళ్లు తెగిపోయి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అంజనాపురం మిట్టపల్లి గ్రామాల మధ్య శంకర్ దాబా సమీపంలో రెండు రోజుల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదాలలో ఇరువురు వ్యక్తులు మృతి చెందడంతో రైతులు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వాహనాలు అతివేగంగా రావడంతో ప్రజల రోడ్లపై నడిచే పరిస్థితి లేకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రమాద స్థలంలో ట్రాఫిక్ రూల్స్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చత్తీస్‌ఘడ్‌లో ఎన్ కౌంటర్

- ఇరువురు మావోయిస్టుల మృతి
- పిస్టల్, బోర్ గన్,పలు వస్తువులు స్వాధీనం...



**ఖమ్మం, మే 29 (అక్షరం న్యూస్)**





చత్తీస్ ఘడ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లా, బద్దెపుర అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇరువురు మావోయిస్టులు మృతి చెందారు.బుధవారం బీజాపూర్ జిల్లా, మద్దెడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల బద్దెపుర అడవులలో కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో కాల్పులు ప్రారంభమయ్యాయని,కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో ఇరువురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్టు భద్రతా బలగాలు తెలిపాయి.మృతి చెందిన మావోయిస్టులలో మద్దెడు ఏరియా కమిటీ సభ్యురాలు మనీలా అనే మహిళ మావోయిస్టు,8 లక్షల రూపాయల రివార్డు కలిగి ఉన్నట్లు,అలాగే మద్దెడు ఏరియా కమిటీ మిలిషియా [illegible] కుడియం మంగ్లూ,ఇతనిపై లక్ష రూపాయలు రివార్డు ఉన్నట్లు బలగాలు తెలిపాయి. మృతి చెందిన మహిళా మావోయిస్టు మనీలా పై వివిధ పోలీస్ స్టేషన్ లో డజనుకు పైగా నేరాలు నమోదైనట్లు వెల్లడించారు.ఘటనా స్థలం నుండి 30 వేల రూపాయల నగదు, 7.66 ఎం ఎం పిస్టల్, 12 బోర్ గన్, పేలుడు పదార్థాలు, వైర్ లెస్ సెట్, నక్సల్స్ సాహిత్యం, నిత్యావసర వస్తువులు, మందులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## గంజాయి పట్టివేత

**ఖమ్మం, మే 29 (అక్షరం న్యూస్)**
ద్విచక్ర వాహనంపై 400 గ్రాములు గంజాయి తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. వేంసూరు గ్రామంలోని అంబేద్కర్ నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానంగా ఉన్న వ్యక్తులను తనిఖీ నిర్వహించగా 400 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. తనిఖీ సమయంలో ఇద్దరు పరారీ కాగా మరో ఇద్దరు పట్టు బద్దరని వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. పరారీ అయిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటాని అన్నారు.

## బీరయ్యపట్నాలలో చలివేంద్రము ప్రారంభించిన కట్టెకోల -తార లక్ష్మణ్ బీరయ్య



చొప్పదండి /కరీంనగర్, మే 29 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం సాంబయ్య పల్లె,కాట్న పెల్లి గ్రామాలలోని బీరయ్య పట్నాలు గత వారంరోజుల నుండి ఘనంగా యాదవ కులస్తులు అంగరంగ వైభవంగా దేవుని ఇలవేపుగా కొలుస్తూ ప్రతి ఇంటి నుండి నైవేద్యాలతో పాటు బోనాలు ముక్కులు చెల్లించుకున్న స్థానిక ప్రజలు ఒగ్గు కళాకారులతో ఆటపాట

నుత్యాలతో ఘనంగా జరుపుకుంటున్నారు.బీరయ్యపట్నాలు ఈనెల 24 తారీకు మొదలుకొని 31వ తేదీ వరకు కొనసాగుతున్న బీరయ్య పట్నాలలో మన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తార-లక్ష్మణ్ వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా సాంబయ్య పల్లె మరియు కాట్న పెల్లి బీరయ్యపట్నాలు జరుగుతున్న సందర్భంగా విపరీతమైన ఎండలు కొడుతున్న సమయంలో బీరయ్య పట్నాలు ముగిసే వరకు చల్లటి నీరు ను ఎంపీటీసీ కాట్నపెల్లి కట్టెకోల తార- లక్ష్మణ్ స్థానిక ప్రజలకు కూల్ క్యాన్లతో చల్లటి నీరును అందిస్తూ చలివేంద్రము ఓపెన్ చేసి స్థానిక ప్రజలకు చల్లటి త్రాగునీరు అందిస్తున్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ కాట్నపెల్లి, చొప్పదండి మండలం లోని ప్రజలు హాజరై విజయవంతం చేయగలరని అన్నారు.

## భూ నీలా సహిత సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్తమ వార్షిక ఉత్సవాలు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరధిలోని శ్రీ వెంకన్నగుట్టపై శ్రీ భూ నీలా సహిత సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్తమ వార్షిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి జన్మనక్షత్రమైన శ్రావణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు, స్వామివారికి పంచామృత అభిషేకాలు, సాయంకాలం 5.30 నిమిషాలకు శ్రీనివాసుడి కళ్యాణ మహెూత్సవంను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీవారి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర భక్త సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఒప్పందం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి పరిధిలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకుననారు. క్రాప్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమాలలో ప్లాంట్ జెనెటిక్ వనరుల వినియోగం ప్రధాన లక్ష్యంగా ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. అలాగే పరిశోధన, విధ్యా కార్యక్రమాలలోనూ ఇరు సంస్థలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. దీనివల్ల పిజి, పిహెచ్డీ విద్యార్థులకు పరిశోధనలో ఎంతో ఉపయోగం ఉండనుందని తెలిపారు. రాజేంద్రనగర్ లోని ఎన్ బిపిజి ఆర్ బీలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ అనిత, డాక్టర్ జమునారాణి పాల్గొన్నారు

# రెండు వర్గాలుగా చొప్పదండి పట్టణ ,మండల కాంగ్రెస్ నాయకులు !

- మంత్రి పొన్నం ప్రభాకర్ వైపు సీనియర్ నాయకులు , మంత్రి అనుచరులు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వైపు సత్యం అనుచర నాయకులు,జూనియర్ నాయకులు , కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు
- తమకు పార్టీలో ప్రాదాన్యం ఇవ్వట్లేదని వాపోతున్న అసెంబ్లీ ఎన్నికల ముందు వివిద పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు
- ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారికే ప్రాదాన్యం లేకపోవటంతో పార్టీలో చేరేందుకు సంకోచిస్తున్న కొత్తగా పార్టీలో చేరుదామనుకుంటున్న ఇతర పార్టీల నాయకులు
- ఎవరికీ ధగ్గర అయితే నామినేటెడ్ పదవులు దక్కుతాయని తర్జన భర్జన పడుతున్న చొప్పదండి మండలం ,పట్టణం లోని ప్రథమ , ద్వితీయ శ్రేణి నాయకులు
- పార్టీ సమావేశాల నిర్వహణలోనూ సీనియర్ , జూనియర్ నాయకుల మధ్య సమన్వయం లేకపోవటము!
- నాయకుని వైపు వుండాలెనో తేల్చుకోలేకపోతున్న కార్యకర్తలు
- ఇలా అయితే రాబోయే స్తానీక సంస్తల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ తెచ్చుకోవటం ఎలా అలాగే విజయం ఎలా సాధ్యమంటున్న కార్యకర్తలు !
- పార్టీలో ఎమ్మెల్యే మండలం లోని కేవలం ముగ్గురు, నలుగురు నాయకులకే ప్రాదాన్యం ఇవ్వటం వలన పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నామని చర్చించుకుంటున్న కొందరు నాయకులు !
- ఇప్పటికీ అయినా పార్టీలో అందరినీ కలుపుకుని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని అంటున్న కార్యకర్తలు !









చొప్పదండి/కరీంనగర్ ,మే 29(అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి మండలం లోని కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారని చొప్పదండి లో గత కొన్ని రోజుల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ,చర్చించుకుంటున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వైపు సీనియర్ నాయకులు , మంత్రి అనుచరులు వుంటున్నారని ఎందుకంటే మంత్రి పొన్నం ప్రభాకర్ కి చొప్పదండి మండలం తో గత 35 సంవచ్చరాలుగా సన్నిహిత సంబందాలు వున్నాయి. ఎలాగంటె మంత్రి కరీంనగర్ లోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుకున్నప్పటి నుంచి తనకు చొప్పదండి మండలం నుంచి ఆ కాలేజీలో చదువుకునే వాళ్ళు ఎంతో మంది స్నేహితులు గా వుండే వాళ్ళు . అలాగే పొన్నం ప్రభాకర్ 1992 నుంచి కాంగ్రెస్ పార్టీ విధ్యార్థి విభాగం అయిన ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షునిగా భాధ్యతలు నిర్వహించినప్పటి నుంచి కరీంనగర్ కు అతి సమీపం లో వున్న చొప్పదండి మండలం నుంచి పని చేసిన ఎంతో మంది ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు , కార్యకర్తలు , అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం తో సన్నిహిత సంభందము కలిగి వున్నారు . అప్పుడే పొన్నం చొప్పదండి లో ఎన్.ఎస్.యూ.ఐ తరపున ఎన్నో కార్యక్రమాలు నిర్వహించేవాడు . ఇలా ఎన్.ఎస్.యూ.ఐ ద్వారా మంత్రి కి ఎందరో అనచరులుగా చొప్పదండి నుండి ముద్ర పడ్డారు .

2009 లో పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీ గా గెలిచిన తర్వాత, చొప్పదండి శాసనసభ నియోజకవర్గం కరీంనగర్ లోకసభ స్తానం పరిది లో వుండటము తో చొప్పదండి మండలం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిదులు , నాయకులు పొన్నం ప్రభాకర్ కు చాలా దగ్గర అయినారు . పొన్నం కూడా చొప్పదండి లో జరిగే వివిద కార్యక్రమాలకు , పండుగలకు , అనుచరుల , నాయకుల ఇండ్లలో జరిగే వివాహ , ఇతర కార్యక్రమాలకు , శివరాత్రి పండుగ రోజున చొప్పదండి పట్టణం లోని శివ కేశవ ఆలయం కి తప్పకుండా వస్తుండేవారు. ఈవిధముగా చొప్పదండి మండలం పై పొన్నం ప్రత్యేక అభిమానం చూపేవారు . వీటన్నింటి మూలాన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎక్కువ మంది అనుచరులు చొప్పదండి మండలం నుంచి వున్నారు

ఇక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వైపు కాంగ్రెస్ పార్టీ లో గత అయిదారు సంవచ్చరాల నుంచి పార్టీలో వుంటున్న నాయకులు , అలాగే కాంగ్రెస్ పార్టీ జూనియర్ నాయకులు , కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు వుంటున్నారు .

గతంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా వున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2009 లో ప్రజా రాజ్యం పార్టీ తరపున చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రయత్నించి టికెట్ రాకపోవటం తో తిరిగి తన మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరటం తిరిగి 2014 లో చొప్పదండి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రయత్నించగా , అప్పటి వరకు చొప్పదండి ఎమ్మెల్యే గా వున్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య కి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ రావటం తో మేడిపల్లి సత్యం అప్పటి టీడీపీ %-% బిజేపి కూటమి తరపున టీడీపీ అభ్యర్తి గా చొప్పదండి నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఒడిపోయి , 2018 ఎమ్మెల్యే ఎన్నికల ముందు అప్పటి పరిస్తితులలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అతని ద్వారా అప్పుడు టీడీపీ లో వున్న నాయకులు దాదాపు అంతా కాంగ్రెస్ పార్టీ లో చేరటం తో 2018 లో ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినాడు . కానీ అప్పుడు తెలంగాణా వ్యాప్తం గా టీఆర్ఎస్ పార్టీ గాలి వుండటం తో మేడిపల్లి సత్యం ఓడిపోయాడు .

అప్పటి నుంచి చొప్పదండి మండలం లో జరిగే పార్టీ కార్యక్రమాలలో సత్యం పాల్గొంటూ కొందరిని తనకు అనుచరులు గా తయారు చేసుకున్నాడు , అలాగే ఇంకొందరు యువ పార్టీ నాయకులు తన అనచరులుగా ముద్ర పడ్డారు తిరిగి 2023 లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున చొప్పదండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరపున మేడిపల్లి సత్యం పోటీ చేయటం , అలాగే నియోజవర్గం ని పది సంవత్సరాలనుండి అంటి పెట్టుకుని వుండటం , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తముగా కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా వుండటం , అంతకు ముందు వరుసగా రెండు సార్లు సత్యం ఓడిపోవటం తో సానుభూతి రావటం , టీఆర్ఎస్ పార్టీ లోని అంతర్గత కలహాలు ఇలా అన్నింటి కారణం ల వలన మేడిపల్లి సత్యం 2023 లో ఎమ్మెల్యేగా గెలిచారు .

ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి వివిద పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులు , కార్యకర్తలు ఎమ్మెల్యే సత్యం అనచరులుగా వుంటున్నారు . ముఖ్యం గా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు , కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన యువ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే అనుచరులుగా వుంటూ ఎమ్మెల్యే కి అనుకూలం గా సోషల్ మీడియాలో ఎమ్మెల్యే వీడియోలను కేజీఎఫ్ , బాహుబలి , బింబిసార లాంటి సినిమాల్లోని పాటలను బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో వీడియోలు తయారు చేసి ఎలాగాయినా ఎమ్మెల్యే దృష్టి లో పడేందుకు ఇటు సోషల్ మీడియాలో ఫేస్ బుక్ లో వాట్సాప్ గ్రూపుల్లో , తమ తమ వాట్సాప్ స్టేటస్ లలో పోస్ట్ లు చేస్తున్నారు .

అలాగే వివిద రకాల పండుగలకు, ఉశ్చవాలకు కూడా ఎమ్మెల్యే ఫోటోలతో వివిద రకాల ఫోటో చిత్రాలను క్రియేట్ చేసి ఎలాగాయినా ఎమ్మెల్యే దృష్టి లో పాడాలని , ఆలాగే రాబోయే కాలంలో ఏదయినా టికెట్ పొందటానికి , ఏదయినా నామినేటెడ్ పదవి పొందాలని సోషల్ మీడియాలో పోస్టు లు చేస్తున్నారు .

ఇక తమకు పార్టీలో ప్రాదాన్యం ఇవ్వట్లేదని అసెంబ్లీ ఎన్నికల ముందు వివిద పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల సీనియర్ నాయకులు తాము అసలు కాంగ్రెస్ పార్టీ లో ఎందుకు చేరామని తమ సన్నిహితులవద్ద, అనుచరుల దగ్గర వాపోతున్నారని , అలాగే ఇతర పార్టీ ల నుంచి కాంగ్రెస్ లో చేరిన కొందరు సీనియర్ నాయకులు అయితే వారు ఎవరి ద్వారా కాంగ్రెస్ పార్టీ లో చేరారో వారి దగ్గరకి గాని లేదా ముఖ్యమంత్రి దగ్గరికి కూడా వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారని అంటున్నారు . ఇక ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారికే ప్రాదాన్యం లేకపోవటంతో కొత్తగా పార్టీలో చేరేందుకు ఇతర పార్టీల నాయకులు సంకోచిస్తున్నారు . పార్టీ సమావేశాల నిర్వహణలోనూ సీనియర్ , జూనియర్ నాయకుల మధ్య సమన్వయం లేకపోవటము ,అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ , మండల శాఖ మధ్యలో సమన్వయం వుండట్లేదని కార్యకర్తలు అంతర్గతముగా చర్చించుకుంటున్నారు .కొద్ది రోజుల క్రితం జరిగిన ఎంపీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ప్రచారం కూడా చొప్పదండి మండల లో ఆలస్యం గా మొదలు కావటం , ముఖ్యం గా కొన్ని పత్రికల్లో ఈ విషయం రావటం తో చివరికి ప్రచారం మొదలు పెట్టటం , అలాగే మండల కేంద్రం లో ఎంపీ ఎన్నికలకు పార్టీ కార్యాలయాల ప్రారంభం విషయం లోనూ గొడవలు ,వివాదాలు , ఒకరి కోకరు విమర్శించుకోవటం కూడా జరిగిదనని కార్యకర్తలు బాహాటంగా నే అందరికీ చెపుతున్నారు . ఇటువంటి సంఘటనలతో ఏ నాయకుని వైపు వుండాలెనో కార్యకర్తలు తేల్చుకోలేకపోతున్నరు .

ఇలా అయితే రాబోయే స్తానీక సంస్తల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున టికెట్ ఎవరికి వస్తుందో, అసలు విజయం ఎలా సాధ్యము అని కార్యకర్తలు మదనపడుతున్నారు !.

పార్టీలో ఎమ్మెల్యే మండలం లో ముగ్గురు,నలుగురు నాయకులకే ప్రాదాన్యం ఇవ్వటం వలన కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నామని కొందరు నాయకులు అంటున్నారు అంట !. తమకు ప్రాదాన్యం ఇవ్వనప్పుడు తాము ఉత్సాహంగా ఎలా పనిచేస్తామని కొందరు నాయకులు తమ తమ అంతర్గత చర్చల్లో ఇటువంటి విషయం లు చెపుతున్నారు అంట!

ఇప్పటికీ అయినా పార్టీలో అందరినీ కలుపుకుని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు .

## భూ నీలా సహిత సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్తమ వార్షిక ఉత్సవాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరధిలోని శ్రీ వెంకన్నగుట్టపై శ్రీ భూ నీలా సహిత సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్తమ వార్షిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి జన్మనక్షత్రమైన శ్రావణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు, స్వామివారికి పంచామృత అభిషేకాలు, సాయంకాలం 5.30 నిమిషాలకు శ్రీనివాసుడి కళ్యాణ మహెూత్సవంను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీవారి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర భక్త సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : గండిపేట మండలం మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ బషీర్ సతీమణి అనారోగ్యం గురైన విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మక్కాకు వెళ్లిన సందర్భంలో అనారోగ్యానికి గురైనట్లు బషీర్ తెలిపారు. బషీర్ కు అండగా ఉంటామని తెలిపారు.

# ప్రభుత్వ స్థలాన్ని రక్షించిన అధికారులు

**అక్షరం ఎఫెక్ట్**






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలో అన్యాక్రాంతమవుతున్న భూముల గురించి అక్షరం దినపత్రికలో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం కదిలింది. ప్రభుత్వ స్థలాన్ని స్వాహా చేసేందుకు ఓ నాయకుడు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని కబ్జా చేయడంతో అక్షరం పత్రికలో ఇటీవల వరుస కథనాలను ప్రచురితం చేయడంతో అధికారులు బుధవారం స్పందించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ సర్వే నెంబర్ 51 లోని 9.36 గుంటల ప్రభుత్వ భూమిని ఓ టీఆర్ఎస్ నాయకుడు తన పలుకుబడిని ఉపయోగించుకొని కబ్జా చేశాడు. కబ్జా చేసిన భూములకు అడ్డదారిలో పట్టా పాస్‌బుక్స్‌ను సంపాదించాడు. అప్పటి మంత్రి అండదండలతో కలెక్టర్‌ను ప్రభావితం చేసి అడ్డదారిన పట్టా పాస్ బుక్కులు సంపాదించినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం ప్రస్తుత కలెక్టర్ శశాంక దృష్టికి రావడంతో ఆ పాస్ పుస్తకాలను రద్దు చేసి సదరు భూముల్లో నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారు. అనంతరం సదరు స్థలంలో ప్రభుత్వ స్థలం బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో అక్షరం దినపత్రికకు అభినందనలు తెలిపారు.

# సీడ్స్ షాపులను సంయుక్తంగా తనిఖీ చేసిన అధికారులు



కోహెడ/సిద్దిపేట,మే 29(అక్షరం న్యూస్) మండలంలోని విత్తనాల షాపులను వ్యవసాయ శాఖ అధికారులు మరియు పోలీస్ లు సంయుక్తంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే ఫెర్టీలైజర్ షాపులను సీజ్ చేయడం జరుగుతుదన్నారు.రైతులు లూజ్ గా ఉన్న సంచులలోని విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.విత్తన ప్యాకెట్,బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన డీలర్లు విత్తన చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు శివకుమార్, మహిపాల్,రేఖ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బీజేఎంసీలో జవాన్‌ను పరామర్శించిన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 29 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సానిటేషన్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శానిటరీ జవాన్ నరేందర్ బుధవారం యాదవ మిత్ర కమాన్ వద్ద ప్రమాదంలో గాయపడటంతో మేయర్, నరేందర్‌ను కలిసి పరామర్శిం చారు. ఈ మేరకు నరేందర్‌కు రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం శ్రమించే సానిటేషన్ సిబ్బందికి తమ వంతుగా ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేష్, యాదగిరి, జగన్, మల్లేష్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, సుభాష్, చక్రి, శ్రీను పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి..పాత్రధారి కెసిఆర్

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్ట్యాపింగ్‌లో ప్రధాన బాధ్యుడు కేసీఆరేనని మాజీ సీఎం కేసీఆర్ పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందులో ప్రధాన సూత్రధాని, దోషి కూడా కెసిఆర్ అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ స్వయంకృపారాధం వల్లే అధికారం కోల్పోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐ విచారణ చేపట్టాలని కోరారు. దేశంలో ప్రధాని మోదీ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. గతంలో ఆంధ్రా సినిమాలకు పన్ను మినహాయింపు ఇచ్చిన బీఆర్ఎస్.. ఇప్పుడు రాష్ట్రగీతాన్ని కీరవాణితో పాడించడాన్ని తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు జీవన్ రెడ్డి. అన్ని వర్గాల్లో ఆర్థిక వెనుకబడిన వారికి ఇచా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.

# వీరభద్ర స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నందు వేలం



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 29(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూముల సాగుకు బుధవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలంలో సర్వేనెంబర్ 28, 29 లోని 4-36 భూమిని ముప్పు వెంకటయ్య రూ.15 వేలకు హక్కులు పొందాడు. సర్వేనెంబర్ 97 లో 2-03 భూమిని రూ .7400 కు మంగ రవీందర్ హక్కుల పొందగా,సర్వేనెంబర్ 95 లో1-17 భూమిని ఆరువేలకు గుర్రాల భాస్కర్ రెడ్డి, సర్వేనెంబర్ 12/2 లోని 1-00 రూ.6 వేలకు చెంగల కొమురయ్య, సర్వే నంబర్ 39 లో 1-26 భూమిని రూ.5 వేలకు జీనికిరి సదానందం, సర్వేనెంబర్ 40 లో 1-01 భూమిని రూ.3200 కు కొత్త రవీందర్ రెడ్డిలు హెచ్చు పాట పాడి రానున్న సంవత్సర కాలానికి సాగు హక్కులు పొందారు. జ గల షాప్ నెంబర్ 2,3 లకు బహిరంగ వేలం నిర్వహించగా గుగులోతు లక్ష్మీ నాయక్ అధిక పాట పాడి లైసెన్స్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి సంజీవరెడ్డి, ఆలయ ఈవో పి. కిషన్ రావు, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవి, రమణ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలో హాజరైన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతిని పరుస హనుమాన్లు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ మే 29 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం బుధవారం ఎల్లమ్మ సిద్ధుగం వేడుకల్లో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరస హనుమాన్లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ.శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనలతో ప్రజలపై ఉండి సుఖ సంతోషాలతో బాగుండాలని వేడుకున్నారు గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులకు,గౌడ సంఘం నాయకులు మల్లుగారి నర్సాగౌడ్,సింగారపు బాల గౌడ్, పాపగారి యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కస్టడీకి ఎసిపి ఉమామహేశ్వర రావు

**అక్రమాస్తులపై కూపీ లాగుతున్న అధకారులు**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావును పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఉమామహేశ్వరరావు ని ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. ఉమామహేశ్వరరావును ముగ్గురు అధికారుల బృందం విచారణ చేస్తోంది. ఉమామహేశ్వరరావు భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. బినామీ ఆస్తులపై కూడా ఏసీబీ విచారణ చేస్తోంది. రెండు బ్యాంక్ లాకర్లను ఏసీబీ అధికారులు ఓపెన్ చేయనున్నారు. ఏసీబీ విచారణలో మరి కొంత మంది బినామీలు వ్యవహారం బయట పడే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నంలో ఏసీపీగా పని చేసిన సమయంలో జరిగిన అక్రమాలపై లోతుగా విచారణ నిర్వహిస్తున్నారు. అక్రమాస్తుల వివరాలను వెలికి తీసేందుకు ఏసీపీని తమ కస్టడీకి అప్పగించాలంటూ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు సానుకూలంగా స్పందించి.. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ నెల 22న ఆయన నివాసంలో అధికారులు సోదాలు చేసి రూ.3.95 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఆ వెంటనే ఏసీపీని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా.. ఉమా మహేశ్వరరావుకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. చంచల్‌గూడ జైలులో ఉన్న ఆయనను నేడు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

# పవర్ ప్రాజెక్టుల పేరుతో భూ సంతర్పణ

**ఎన్‌డీఏ కూటమి అధికారం చేపట్టగానే విచారణ**

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

పవర్ ప్రాజెక్టుల పేరుతో భూ సంతర్పణ చేశారని..జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోలార్ సంస్థలకు భారీఎత్తున భూములు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంవోయూలు చేసుకోకుండా జీవోలు ఇచ్చిన ఘనత జగన్ సర్కారుదేనని, తన అస్మదీయులకు భూసంతర్పణ చేస్తూ.. రాష్ట్రాన్ని గుల్ల చేస్తున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని డి పట్టాభూమలను బదలాయించుకున్నారని విమర్శించారు. జూన్ 4న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోతోందని, భూములపేరుతో జరిగిన అవినీతి, అక్రమాలపై దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతామని లంకా దినకర్ అన్నారు. సీఎస్ తనయుడు పేరు మీదే భూ దోపిడీలు జరుగుతున్నాయని, సీఎం జగన్ 4 లక్షల ఎకరాల భూమిని అస్మదీయులకు కట్టబెట్టారని ఆరోపించారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు క్విడ్ ప్రోకోతో భూములను కట్టబెట్టారన్నారు. ఏక్సస్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ ఆగడాలను కూడా ప్రశ్నించామని, దీనిపై ఈఆర్సీ అడ్డుకట్ట వేసిందన్నారు. కర్నూల్, అనంతపూర్, కడప జిల్లాల్లో 32 వేల ఎకరాలను షిరిడీసాయి, ఇండో సోలార్ కంపెనీలకు నామమాత్రపు ధరకు ధారాదత్తం చేశారని విమర్శించారు. ఏ మాత్రం అనుభవం లేని సంస్థలతో ఎంవోయూలు ఎలా చేసుకున్నారు?.. రూ. 500 కోట్లు మించి టర్నోవర్ లేని సంస్థలకు వేల కోట్ల భూమలను ఎలా కట్టబెడతారు?.. దీనిపై ఆడిట్ చేయాలని లంకా దినకర్ డిమాండ్ చేస్తున్నారు. ఇటు వంటి కంపెనీలు భూములు విలువ ఆధారంగా మూల్యాంకణం ఎక్కువగా చూపించి అంతర్జాతీయ విపణిలోకి ప్రవేసించే ప్రమాదం వుందన్నారు. అధిక పెట్టుబడులను ఆకర్షించే భారీ ఆర్థిక మోసాలకు తెరలేపే ప్రమాదం వుందని, ప్రాజెక్టు అనుమతులకోసం చేసిన అకృత్యాలను రాబోయే ప్రభుత్వం నిగ్గుతేల్చాలన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు , పోల్స్ రాబోయే ఐదేళ్లకు అత్యధిక ధరలకు సరఫరా చేసే ఒప్పందాన్ని ఎలా కుదుర్చుకున్నారని లంకా దినకర్ జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# పాము కాటుతో టెక్కీ మృతి

విజయవాడ,మే29అక్షరం న్యూస్

పాముకాటుతో సాఫ్ట్వేర్ ఇంజినీర్ మృతి చెందిన ఘటన బుధవారం మొవ్వ మండలంలో జరిగింది. రూ.20 లక్షల వేతనంతో ఇంజినీర్ గా ఇంటి నుంచే పనిచేస్తున్న మొవ్వ మండలం పెదపూడి కాలనీకి చెందిన సూర్య మణికంఠ ఆకస్మికంగా చనిపోయాడు. గత సోమవారం రాత్రి ఇంటి వసారాలో పడుకున్న ఇతను, తెల్లారేసరికి నోటి నుంచి నురగ వచ్చి పడి ఉన్నాడు. మొవ్వ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. మూత్ర విసర్జన కోసం వెళ్లినప్పుడు పాము కాటేయగా, నిద్రమత్తులో పడుకోవడంతో ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

# ఎడ్లను అక్రమంగా తరలిస్తున్న ముఠా పట్టివేత

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న నలుగురు తమిళనాడు వాసులను సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటిని తరలిస్తున్న కంటైనర్‌లో ఊపిరాడక 15 ఎద్దులు మృతి చెందినట్లు గుర్తించారు. సుమారు 26 ఎద్దులను తరలిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట నుంచి ఏపీ వైపు వెళ్తుండగా కంటైనర్ పోలీసులకు పట్టుబడింది. మృతిచెందిన ఎద్దులకు పశువైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

# పిల్లల అమ్మకాలపై దర్యాప్తు ముమ్మరం

**ఇతర రాష్ట్రాల్లో మూలాలపై కూపీ**

**పిల్లలను వదిలి ఉండలేమంటూ బాధితులు రోదన**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

:తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా యాక్టివిటీస్ ఇతరాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు పోలీసుసు అనుమానిస్తున్నారు. ఆ దిశగా రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంకా ఏ యే రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు చేపట్టిందో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఓ బృందం ఢిల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫిక్ కేసులో ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో కిరణ్, ప్రీతిదే కీలక పాత్రగా అనుమానిస్తున్నారు. వాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వీరిలో 16 మందిని గుర్తించారు. ఇంకా మిగతా వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పిల్లల్ని కొనుగోలు చేసిన తల్లిదండ్రులపై కేసులు పెట్టడం ఇక్క మరో ట్విస్టు. దీంతో ఆ ఫ్యామిలీలు బోరున విలపిస్తున్నాయి. తెలిసో తెలియకో పిల్లలు లేరని బెంగతోనో చిన్నారులను కొనుక్కున్నామని వాపోతున్నారు. ఇన్ని రోజులు పెంచుకున్న మమకారంతో వారిని విడిచి పెట్టలేక పోలీస్టేషన్ వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఆ బిడ్డల్ని కనకపోయినా కడుపులో పెట్టుకొని అంతకంటే ఎక్కువగా పెంచుకున్నామని అంటున్నారు. ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న చిన్నారులను దూరం చేయొద్దని వేడుకుంటున్నారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న ఫ్యామిలీలు పిల్లల కోసం లక్షలు వెచ్చించారు. ఏదో రూపంలో ఇంట్లోకి పిల్లలు వస్తున్నారన్న ఆనందంతో తప్పులు చేస్తున్నారు. పిల్లల్ని ఇలా దత్తత తీసుకోవాలంటే దానికో నియామవళి ఉంది. అప్పుడే అధికారులు దాన్ని గుర్తిస్తారు. ఇలా ఎవరి వద్ద పడిదే వాళ్ల వద్ద కొంటే సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. ఇలా పిల్లల్ని కొనుగోలు చేస్తున్న వారిలో చాలా మంది ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉన్నవాళ్లు ఉన్నారు. ఇలాంటి వాళ్లు కూడా అప్పులు చేసి డబ్బులు చెల్లించి పిల్లల్ని కొంటున్నారు. ఇలాంటి ముఠాల్లో ఆర్ఎంపీలు, ఆసుపత్రుల్లో పని చేసే సిబ్బంది పాత్ర ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కేసులో కూడా నిందితులుగా ఆరఎంపీలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. శోభారాణి అనే ఆర్ఎంపీ ఈ విక్రయాలు జరుపుతున్నట్టు గుర్తించి చెక్ పెట్టారు.

# అజ్ఞాతం వీడిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి

**నరసరావుపేటలో ప్రత్యక్షం..పోలీసుల ముందు హాజరు**

గుంటూరు,మే29((అక్షరం న్యూస్

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అజ్ఞాతం వీడారు. పలు కేసుల్లో అరెస్ట్ కాకుండా మంగళవారం హైకోర్టు నుంచి పిన్నెల్లి ఉపశమనం పొందిన సంగతి తెలిసిందే. హైకోర్టు నుంచి ఉపశమనం లభించిన గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యే పిన్నెల్లి నరసరావుపేటలో ప్రత్యక్షమయ్యారు. మంగళవారం రాత్రి 9 గంటలకు నరసరావుపేట చేరుకున్నారు. స్థానికంగా ఓ హోటల్‌లో బస చేశారు. రాత్రి 12 గంటలకు ఎస్పీ మలికా గార్గ్ ఎదుట ఆయన హాజరయ్యారు. పాల్వాయిగేటు బూత్‌లో ఈవీఎం విధ్వంసం కేసు, టీడీపీ ఏజెంట్‌పై హత్యాయత్నం, అల్లర్లు, దాడుల కేసుల్లో పిన్నెల్లి నిందితుడిగా ఉన్నారు. ఈసీ ఆయన్ను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించిన నేపథ్యంలో రెండు వారాల క్రితం పిన్నెల్లి

అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మంగళవారం హైకోర్టులో ఉపశమనం లభించింది. మరో మూడు కేసుల్లో అరెస్టు కాకుండా జూన్ 6 వరకు రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ప్రతి రోజు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 లోపు హాజరు కావాలని సూచించింది. నరసరావుపేట దాటి వెళ్లొద్దని, ఎక్కడ ఉంటున్నారో పల్నాడు ఎస్పీకి నిత్యం సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. దేశం దాటి వెళ్లొద్దని, పాస్‌పోర్టు అప్పగించాలని సూచించింది. గురజాల మెజిస్ట్రేట్ కోర్టులో పాస్‌పోర్టును అప్పగించాలని పిన్నెల్లిని ఆదేశించింది. కోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవచ్చని పోలీసులకు తెలిపింది. పిన్నెల్లి కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని న్యాయస్థానం ఆదేశించింది. ఏ విధమైన నేరకార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని, నేర ఘటనలను పునరావృతం చేయవద్దని పిన్నెల్లికి తేల్చి చెప్పింది. అలాగే జిల్లాలో శాంతి భద్రతల సమస్యలను సృష్టించొద్దని సూచించింది. అనుచరులను నియంత్రించే బాధ్యత పిన్నెల్లి తీసుకోవాలని తేల్చిచెప్పింది. కేసుల గురించి మీడియాతో మాట్లాడవద్దని స్పష్టం చేసింది. అలాగే బాధితులు, సాక్షులను ప్రభావితం చేయవద్దని సూచించింది. ఎట్టి పరిస్థితుల్లో నరసరావుపేటలో మాత్రమే ఉండాలని న్యాయస్థానం ఆదేశించింది. ఓట్ల లెక్కింపు కేంద్రం మరోచోట ఉంటే లెక్కింపు రోజు మాత్రమే అక్కడికి వెళ్లవచ్చని పేర్కొంది. ఎన్నికల సందర్భంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై హత్యాయత్నం, చెరుకూరి నాగశిరోమణి అనే మహిళను తీవ్రంగా దూర్భాషలాడటం, కారంపూడిలో సీఐ టీపీ నారాయణస్వామిపై దాడి ఘటనల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఎమ్మెల్యేకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ ఇవ్వద్దని బాధితుల తరపు న్యాయవాదులు వాదించారు. ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాల్సిన అవసరం ఉందని పిన్నెల్లి తరపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో జూన్ 6 వరకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. పిన్నెల్లి అరెస్ట్ విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని టీడీపీ నేతలు ఆరోపించారు. రోజుల తరబడి గాలిస్తున్నామని ప్రకటనలివ్వడమే తప్ప పిన్నెల్లిని అరెస్ట్ చేయలేదని విమర్శించారు. ఈవీఎం ధ్వంసం కేసులో హైకోర్టు నుంచి ఉపశమనం పొందినా.. హత్యాయత్నం కేసుల్లో అరెస్టు చేయాల్సి ఉన్నా.. పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. చివరికి ఆ కేసుల్లోనూ హైకోర్టును ఆశ్రయించి అరెస్టు కాకుండా తప్పించుకున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. పోలీసులు కావాలనే పిన్నెల్లిని అరెస్ట్ చేయలేదని ఆరోపిస్తున్నారు.

# టిడిపితోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

**ఎన్నికల ఫలితాల్లో టిడిపి కూటమిదే విజయం**

**ఎంపి రామ్మోహన్ నాయుడు భరోసా**

శ్రీకాకుళం,మే29(అక్షరం న్యూస్

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో టీడీపీ పనిచేస్తుందని టిడిపి ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. టిడిపి వచ్చిన తరవాతనే బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు దక్కాయన్నారు. మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై ప్రజలకు మోజు తగ్గిందని, ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఓట్ల రూపంలో నమోదు అయ్యిందని అన్నారు. ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. నవరత్నాలు సైతం సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. సకాలంలో పెన్షన్లు సక్రమంగా అందించలేదని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించబోతోందని అన్నారు. పేదవాడు దౌర్భాగ్య పరిస్థితి అనుభవిస్తున్నాడని తెలిపారు. గ్రామ సచివాలయాలు సక్రమంగా పనిచేయలేదని, ప్రజలు తమ సమస్యలపై టీడీపీని ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. హోదాపై ఢిల్లీలో జగన్ ఎందుకు మాట్లాడలేక యారని నిలదీశారు. జగన్ ఫులకేసి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. జగన్ సర్కార్ అరాచక పాలనతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఎంపి అన్నారు. వైసీపీ

ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లామని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి సీఎంగా చంద్రబాబును చేసేందుకు కార్యకర్తలు, నేతలు సైనికుల్లా పనిచేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వానిది నిరంకుశ పాలన అని టీడీపీ నేత విమర్శించారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే వారిని బెదిరించడం, కేసులు పెట్టి వేధించడం జగన్ పాలనలో పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ పాలనపై అన్నివర్గాల ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. కౌంటింగ్‌కు కూడా భారీగా భద్రత ఏర్పాటుచేయాల్సిన దుస్థితిని తీసుకుని వచ్చారని అన్నారు. టీడీపీ పథకాలకు పేర్లు మార్చి కొందరికి మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని తేలిందని అన్నారు. విద్యుత్ కోతలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామ్మోహన్ నాయుడు అన్నారు.

# ఆధ్యాత్మిక చింతనా కేంద్రం..ముచ్చింతల్ !

రంగారెడ్డి,మే29(అక్షరం న్యూస్

హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్ శ్రీరామ్‌నగర్ ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా, అంతకు మించిన పర్యాటక కేంద్రంగా నిలుస్తోంది. భారీ రామానుజ విగ్రహం నెలకొల్పిన తరవాత ఇప్పుడక్కడ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ముచ్చింతల్ ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడికి వెళ్లిన వారు అనుభూతి పొందుతున్నారు. గుళ్లోని దేవుణ్ణి కనీసం కళ్లారా చూసే భాగ్యానికైనా నోచుకోని జనానికి - తిరుమంత్రాన్నిచ్చి - ఆ దేవుణ్ణే ఆర్తుల చెంతకు రప్పించారు. రామానుజులు ఎంత ఘనుడు కాకపోతే - శంఖుచక్రాలు తీర్చి ఆ దేవాదిదేవుడికే ఆచార్యుడవుతారు!? మన మాదెంత వాత్సల్యం లేకపోతే- అంతటి ఘనగురుడు ఇవాళ తేజోవిలసిత స్వర్ణదేహంతో మన మధ్య ఆవిష్కృతౌతాడు..!?ఆనాడెప్పుడో తిరుమలవాసుడికి ఆచార్యుడిగా మారిన దివ్యదృశ్యం ఈనాడు సమతాస్థలిలో ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతి కలిగింది... దివ్యదేశాల్లో ఒకటైన తిరుమల ఆలయాన్ని, అందులో శ్రీనివాసుడి దివ్యమూర్తిని శ్రీరామ్‌నగర్‌లో చిన్నజీయరు ప్రాణప్రతిష్ఠ కారణంగా ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతోంది. విశ్వరూపంలాంటి పంచలోహకృతి రామానుజుల బాహ్య శరీరమైతే - అంతర్భాగంలో ఒదిగిన స్వర్ణమూర్తి వారి ఆత్మ స్వరూపమేమో! దివ్యదేశ సముదాయంలోని 108 దేవమూర్తుల కైంకర్యాలన్నీ పర్యవేక్షించే దుకే అలా కొలువైనట్టున్నారు...

# క్రీడారంగానికి ప్రోత్సాహం పెరగాలి

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి**

నిజామాబాద్,మే29((అక్షరం న్యూస్

క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావి క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలవలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. హైదరాబాద, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు.



అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. నిజామబాద్ నుంచి సౌమ్య ఫుట్‌బాల్‌కు ఎన్నిక కావడం ఆనందించదగ్గ విషయం. అలాగే మాలావత్ పూర్ణ అంతర్జాతీయంగా పర్వతారోహకులుగా పేఎన్నిక గనడం స్ఫూర్తిదాయకం. ఇలాంటి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా దోహదపడింది. క్రీడా రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించడం ద్వారా వారిలో ప్రోత్సాహాన్ని నింపాలి. దొంగ సర్టిఫికెట్లకు అవకాశం లేకుండా నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి.విద్యా ఉద్యోగాల్లో క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్లను వర్తింప చేస్తే మరింత మంచి ఫలితాన్ని రాబట్టగలం. ఇది క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యారంగ నిపుణులు సైతం అభినందిస్తున్నారు. ఇది ఓ రకంగా క్రీడాకారులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా చూడాలి. దీంతో తమకు ఉద్యోగాలు దక్కగలవన్న భరోసా వారిలో ఏర్పడుతుంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత పలు సందర్భాల్లో క్రీడారంగ రిజర్వేషన్లపై అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ఇలా అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి.

# మరోమారు రాజాసింగ్‌కు బెదరింపు కాల్స్

చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు

ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్( తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్విట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడించారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

# బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు

- **మోడీ కొనసాగితే రష్యాలో పుతిన్ లాగే నియంతృత్వం**
- **ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం**
- **మీడియా ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీమే29((అక్షరం న్యూస్:ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది.. దీనికి చరమ గీతం

పాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజ్రీవాల్ కుండ బద్దలు కొట్టారు. బుధవారం మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని.. అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం.. బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు.అలాగే ఢిల్లీ మద్యం కేసు.. మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను డిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. రోవైపు తన పార్టీ నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ లభిస్తుందంటూ ఆ పార్టీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. ఇక సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధాని అవుతారని.. అలాగే యూపీ సీఎం పోస్ట్ నుంచి యోగి ఆదిత్యనాథ్ దిగిపోతారంటూ వివిధ వేదికల మీద నుంచి కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- **కెసిఆర్ నీచ రాజకీయాలకు పరాకాష్ట**
- **వెంటనే రేవంత్ చర్యలకు ఉపక్రమించాలి**
- **బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

కేసీఆర్ ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని.. నీచమైన స్థాయికి దిగజారిందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్.. దిగజారుడు రాజకీయాలు చేశారని.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారంటూ ఫైర్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయట పడుతున్నాయని.. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని రేవంత్ చెప్పారని.. ఇన్ని సంచలన విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు, విచారణ అన్నారు.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు అన్నారు.. డ్రగ్స్‌పై చర్యలన్నారు.. ఏవీ పట్టించుకోవడం లేదని రేవంత్ సర్కార్ తీరును లక్ష్మణ్ తూర్పారబట్టారు.పోలీసు అదికారులు కేసీఆర్ ప్రమేయంతోనే జరిగిందని చెప్పారని.. వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారని లక్ష్మణ్ గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మాఫియాను నడిపించారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు, ఇతర వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని లక్ష్మణ్ విమర్శించారు. చివరికి జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు అరెస్ట్ అయిన అధికారులు చెబుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఒత్తిళ్లకు లొంగిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదన డబ్బులను తరలించేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ లక్ష్మణ్ విమర్శించారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీష్ రావుల పేర్లను పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో చెప్పారని లక్ష్మణ్ ఉటంకించారు. వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చేశారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా? అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని.. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందన్నారు బీజేపీ ఎంపీ. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ఫేక్ సినిమా డ్రామా అని తాను ముందే చెప్పానన్నారు. లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారన.. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారాడని లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పాటగా అందే శ్రీ పాటను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. అందే శ్రీ పాట విషయంలో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఒక గొప్ప పాటను అందే శ్రీ రాశారని కొనియాడారు. కేసీఆర్ అరాచకాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని.. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ వస్తుందని లక్ష్మణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అనేక రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ కొనసాగాలని ప్రజాస్వామ్య వాదిగా కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్మణ్ అన్నారు.

# రోడ్డు ప్రమాదం కాదు...హత్యనే

**హత్య కోణంలో విచారించాలని బాధితుల ఆందోళన**



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

రఘునాథపాలెం మండలం హర్యాతండాలో నిన్న జరిగిన కారు ప్రమాద ఘటనపై మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. భర్తే హత్య చేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపిస్తూ మృతురాలు కుమారి కుటుంబ సభ్యులు ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు మృతిచెందారని, కానీ పిల్లల శరీరంపై చిన్న గాయం కూడా లేదన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగితే చిన్నగాయమూ అవ్వద్దా అంటూ ప్రశ్నిస్తున్నారు. భర్త ప్రవీణ్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని పక్కా ప్లాన్ ప్రకారమే భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేసి ప్రమాదంగా చిత్రీకరించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్యాతండా వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులు కృషిక(5), క్రితన్య(2)తో సహా తల్లి కుమారి(25) అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. భర్త స్వల్పగాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్.. హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే బాధితుడి వాదన మరోలా ఉంది. కుక్క అడ్డురావడంతో తప్పించబోయి చెట్టును ఢీకొట్టినట్లు భర్త ప్రవీణ్ చెప్తున్నారు..2

# ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే !

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్దిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీఛార్జిని ఖండించిన బిఆర్ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డినే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ బాటలోనే

బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ిర్మాణాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్ఎస్ అలా చేసే చతికిల పడింది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. మరోమారు అధికారంలోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించాలి. ఎదురుపడి మాట్లాడే ధైర్యం లేకుంటా వినతిపత్రం రూపంలో అందచేయాలి. అలా చేయలేని నాడు నేతలుగా ఉండడం తగదు.

# కార్పోరేట్ స్కూళ్ల దోపిడీకి కళ్లెం వేసేదెవరు



**ధనార్జనే ధ్యేయంగా ఫీజుల వసూళ్లు**

**చోద్యం చూస్తున్న ప్రభుత్వాధికారులు**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. అకడమిక్ కేలండర్‌ను ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ మాత్రం చేయడం లేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి కార్పోరేట్ స్కూళ్ల నుంచి వాటాలు ముట్టేవని, అందువల్ల ఫీజులను తగ్గించలేకపోయారు. అలాగే కార్పోరేట్ స్కూళ్లి తమ ఇష్టానుసారం ఫీజులను నిర్ణయిస్తున్నాయి. విధిలేక కొందరు తల్లిదండ్రులుఉ చెమటోడ్చి పిల్లల చదువల కోసం వెచ్చిస్తున్నారు. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకుంటుందా లేదా అన్నది మరో పక్షం రోజుల్లో తేలనుంది. ఇప్పటికే వచ్చే ఏడాదికి సంబంధించి అడ్మిషన్ల వ్యవహారం పూర్తయ్యింది. ప్రైవేట్ స్కూళ్లు యధావిధిగా వసూళ్లకు తెగబడ్డాయి. వివిధ రకాల ఫీజులు, తదితరాలతో తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో వీరి దృష్టి అంతా వసూళ్లపైనే ఉంది. విద్యార్థులు, టీచర్లపై వారికి దృష్టి ఉండడం లేదు. టీచర్లకు సకాలంలో జీతాలు ఇవ్వాలన్న లక్ష్యం పక్కకు పోయింది. కరోనా కాలంలో తామే దివాళా తీసామని ఏడుపు మొఖాలు పెడుతున్నాయి. ఫీజులను పెంచేసి డబ్బులు లాగేయాలన్న

లక్ష్యంతో కార్పోరేట్ స్కూళ్లు తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా చేసుకున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ డబ్బు కోసం విద్యావ్యాపారాన్ని నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. తమ ఫీజులను రాబట్టుకనే క్రమంలో వారు ఎంత కఠినానికైనా దిగజారుతున్నారు. అంతా మీ పిల్లల కోసమే అని చెప్పి పరోక్షంగా తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో ఫీజుల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ఇబ్బడిముబ్బడిగా లక్షల్లో పెంచేసిన ఫీజులను నియంత్రించాలి. అదే క్రమంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు చదువును కొనే దుస్థితి నుంచి బయటపడేలా చేయాలి. సామాన్యులకు చదవును దగ్గర చేసేందుకు ఎంతయినా ఖర్చు చేయాలి. అప్పుడే విద్యారగం పటిష్టం కాగలదు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గగలదు. లేకుంటే విద్య కోసం పేదలు సైతం లక్షల్లో ఖర్చు చేసేందుకు అప్పుల బారిన పడుతున్నారు. కార్పోరేట్ స్కూళ్ ఫీజు దోపిడీలను అరికట్టాలి. నిర్ణీత ఫీజులు ఉండేలా చూడాలి. అందుకు తెలుగు రాష్ట్రాల్లో గట్టి కృషి

జరగాలి. గతంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్క లేదు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుందని తెలిసినా దాని గురించి పట్టించుకోవడం లేదు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు సర్కార్ స్కూళ్లోనే లభించాలి. గతంలో బాగా పనిచేసిన ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయకుండా ముందస్తు చర్యలకు దిగాలి. ప్రముఖులు లేదా నిపుణుల సలహాలతో ముందుకు సాగాలి. సామాన్యులకు విద్యను చేరువచేసే లక్ష్యంతో అనేక విధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలన్నీ పూర్తిగా మార్చేందుకు పక్కాగా కార్యక్రమం అమలు చేయాలి. నిధుల కేటాయింపులో విద్యావైద్యరంగాలకు పెద్దపీట వేయాలి. ప్రతి పిల్లాడిని చదివించడమే కాదు.. వారు భావితరంతో పోటీ పడాలన్న లక్ష్యం మేరకు ముందుకు సాగేలా చేయాలి. వీటన్నింటితో పాటు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేయాలి.. దీంతో కార్పోరేట్ స్కూళ్ల ఫీజు దోపిడీకి కళ్లెం పడనుంది. వేలకోట్లు ప్రజల నుంచి పీలుస్తున్న విద్యాసంస్థలకు ముకుతాడు పడనుంది. ప్రభుత్వమే నాణ్యమైన విద్యను, ఇంగ్లీష్ మీడియాన్ని ప్రకటించి ముందుకు సాగితే విద్యారంగంలో విప్లవం రాకమానదు.

# వికసిత భారత్..వికసిత బెంగాల్ కూడా ముఖ్యమే

- బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది
- మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది
- చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోందన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు. సీఏఏను టీఎంసీ ఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఇక్కడ సుస్థిరస్థానం కల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

## సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్తరిపక్ష నేతలపైనే దృష్టి
- నేతుల, జడ్జిలు, స్థిరాస్థి వ్యాపారుల పోన్ల ట్యాప్
- వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన

ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

## కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

**చార్జిషీట్ నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే**



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెటట్నున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

## నేను విన్న విచిత్రమైన పుకారు ఇదే



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

వన్ విడాకులు తీసుకున్న అనంతరం ఈ ప్రచారం జోరుగా సాగింది. అయితే ఈ వార్తలపై అప్పట్లో అటు మిథాలీ రాజ్‌గానీ.., ఇటు శిఖర్ ధావన్‌గానీ స్పందించలేదు. ఆ తర్వాత ఈ ఇద్దరి దిగ్గజ క్రికెటర్ల పెళ్లి గురించి ఎక్కడా చర్చ జరగలేదు. అయితే ఈ పెళ్లి గురించి తాజాగా శిఖర్ ధావన్ స్పందించాడు. జియో సినిమాలో శిఖర్ ధావన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'ధావన్ కరంగే'అనే షోలో మిథాలీ రాజ్‌తో పెళ్లి వార్తలపై పెదవి విప్పాడు. తన గురించి తాను విన్న విచిత్రమైన పుకారు ఇదేనని తెలిపాడు. ఇందులో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశాడు. 'నేను మిథాలీరాజ్‌ను పెళ్లి చేసుకోబోతున్నాననే వార్తను విన్నాను. నా గురించి నేను విన్న అత్యంత విచిత్రమైన పుకారు ఇది. ఇందులో ఏ మాత్రం నిజం లేదు.'అని పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన శిఖర్ ధావన్ గాయంతో సీజన్ మధ్యలోనే జట్టు నుంచి తప్పుకున్నాడు. ఇప్పటికే టీమిండియాకు దూరమైన ధావన్.. కెరీర్ చివరి దశలో ఉన్నాడు. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు పలికిన మిథాలీ రాజ్.. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తోంది. ఇక ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆయేషా ముఖర్జీని శిఖర్ ధావన్‌క 2012లో వివాహం చేసుకున్నాడు. అప్పటికే పెళ్లై ఇద్దరి కూతుళ్లకు ఆయేషా జన్మనిచ్చింది. విడాకులు తీసుకొని తన భర్తకు దూరంగా ఉండగా.. శిఖర్ ధావన్ ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ ఇద్దరికి జోరావెర్ అనే కుమారుడు జన్మించాడు. ప్రస్తుతం శిఖర్ ధావన్‌తో విడాకులు తీసుకున్న ఆయేషా ముఖర్జీ.. అతనికి దూరంగా ఆస్ట్రేలియాలోనే ఉంటుంది. తన కొడుకు జోరావెర్‌ను కలవనీయడం లేదని ధావన్ ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## తండ్రి కానున్న టీమిండియా క్రికెటర్ చాహల్



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ త్వరలో తండ్రిగా ప్రమోషన్ పొందనున్నాడా? అతని సతీమణి ధన శ్రీ వర్మ ప్రస్తుతం గర్భంతో ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దీనికి కారణం ఇటీవల ధన శ్రీ వర్మ ధరించిన డ్రెస్. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో చాహల్ దంపతులు త్వరలోనే అమ్మనాన్నలుగా ప్రమోషన్ పొందనున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ ఫొటోల్లో ధనశ్రీ వర్మ మెటర్నిటీ దుస్తుల తరహాలో వదులైన డ్రెస్ వేసుకుని దర్శనమిచ్చింది. దీంతో సహజంగానే ప్రెగ్నెన్సీ రూమర్లు తలెత్తాయి. ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశాడు యుజువేంద్ర చాహల్. దీంతో అతను తండ్రి అవుతున్నాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే దీనిపై చాహల్ కానీ, ధన్‌శ్రీ వర్మ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కానీ ధనశ్రీ వర్మ ప్రెగ్నెన్సీ మాత్రం నెట్టింగ తెగ చక్కర్లు కొడుతున్నాయి. 2020లో, యుజ్వేంద్ర చాహల్ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మతో వివాహం చేసుకున్నారు. తమ వైవాహిక బంధానికి ప్రతీకగా ధన శ్రీ త్వరలోనే ఓ పండంటి బిడ్డకు జన్మనివ్వనుందని వస్తున్నాయి. దీనినే తన డ్రెస్ ద్వారా ఆమె హింట్ ఇచ్చిందని అభిమానులు చెవులు కొరుక్కుంటున్నారు. ప్రస్తుతం యుజ్వేంద్ర చాహల్ టీ20 ప్రపంచకప్ కోసం అమెరికా వెళ్లాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన 15 మంది సభ్యులతో కూడిన జట్టులో చాహల్ ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికయ్యాడు. జూన్ 5న ఐర్లాండ్‌తో జరగనున్న తొలి మ్యాచ్‌లో చాహల్ కూడా టీమిండియా తరఫున ఆడవచ్చు.

## టీమిండియాలోకి గంభీర్ వచ్చేసినట్టే..

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ పేరు దాదాపుగా ఖరారైనట్టు తెలుస్తోంది. ఇక అధికారిక ప్రకటన రావడమే ఖాయంగా ఉంది. భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ పదవిపై గంభీర్ ఆసక్తిగా ఉన్నాడని.. కేకేఆర్ ఫ్రాంచైజీ ఓనర్ షారుఖ్ ఖాన్‌కి కూడా ఈ విషయం తెలుసని.. ఓ జాతీయ క్రికెట్ మీడియా ఈ అంశాన్ని ప్రస్తావించింది. అసలు ఇంతకీ హెడ్ కోచ్ పదవికి గంభీర్ దరఖాస్తు చేశాడా.? లేదా.? అనే దానిపై స్పష్టత లేనప్పటికీ.. ఈ విషయం మాత్రం సోషల్ మీడియా కోడై కూస్తోంది. అలాగే రీసెంట్‌గా ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్ కూడా ఇదే అంశాన్ని బహిర్గతం చేయడంతో.. ఈ రూమర్స్‌కి మరింత ఆజ్యం పోసినట్టయింది. బీసీసీఐ కార్యదర్శి జై షా, గంభీర్‌ల మధ్య డీల్ కుదిరిందని.. అధికారిక ప్రకటన త్వరలోనే వస్తుందని సదరు ఫ్రాంచైజీ ఓనర్ చెప్పినట్టు తెలుస్తోంది. ఐపీఎల్ ఫైనల్ ముగిసిన అనంతరం జైషా, గంభీర్ మధ్య టీమిండియా హెడ్ కోచ్ విషయంపై చాలాసేపు చర్చ జరిగినట్టు వినికిడి. మరోవైపు టీ20 వరల్డ్‌కప్‌తో భారత హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ముగుస్తుంది. ద్రావిడ్ పదవి ముగియడానికి కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉండటంతో.. ఏ క్షణమైనా.. నెక్స్ట్ టీమిండియా హెడ్ కోచ్ ఎవరన్న దానిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావచ్చు. కాగా, గంభీర్ మెంటార్‌గా ఉన్న కేకేఆర్ ఈ ఏడాది ఐపీఎల్ ఛాంపియన్‌గా అవతరించింది. అలాగే పదేళ్లకు ముందు అనగా 2014లో ఇదే జట్టుకు గంభీర్ కెప్టెన్‌గా ఐపీఎల్ ట్రోఫీని అందించాడు.

## నడి రోడ్డుపై ఫ్యాన్స్‌తో బాబర్ గొడవ

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌నకు ముందు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆ జట్టు నిన్న ఇంగ్లండ్‌తో మూడో మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, వర్షంతో రద్దైంది. సిరీస్‌లో ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, రెండో మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ గెలిచింది. ఇక మూడో మ్యాచ్ కూడా వర్షంతో రద్దైంది. అయితే, మూడో మ్యాచ్‌కు ముందు, పాక్ జట్టు కెప్టెన్ బాబర్ అజామ్ వీడియో ఒకటి బయటికొచ్చింది.

# ఓపెనర్‌గా రోహిత్ వద్దు..

### మాజీ క్రికెటర్ వసీమ్ జాఫర్ కొత్త ప్రతిపాదన



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో యూఎస్‌ఏలో అడుగుపెట్టింది. అగ్రరాజ్యంలో కఠోర సాధన చేస్తూ టీమిండియా చెమటోడుస్తుంది. అక్కడి పరిస్థితులకు అలవాటు పడుతూ వ్యూహాలు రచిస్తోంది. అయితే ఈ మెగాటోర్నీలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెనర్‌గా బరిలోకి దిగొద్దని మాజీ క్రికెటర్ వసీమ్ జాఫర్ సూచించాడు. రోహిత్‌కు బదులుగా యశస్వీ జైస్వాల్‌తో కలిసి విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ప్రారంభించాలని పేర్కొన్నాడు. పరిస్థితులకు తగ్గట్లుగా రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసుకోవాలని అన్నాడు. జట్టు ఆరంభానికి తగ్గట్లుగా సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి రోహిత్ మూడు లేదా నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు రావాలని పేర్కొన్నాడు. హిట్‌మ్యాన్ స్పిన్‌లో ఎంతో బాగా ఆడగలడని, కాబట్టి నాలుగో స్థానంలో వస్తే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని వసీమ్ జాఫర్ అభిప్రాయపడ్డాడు. ట్విటర్ వేదికగా తన సలహాలు వివరించాడు. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లి ఓపెనర్‌గా సత్తాచాటాడు. 15 మ్యాచ్‌ల్లో 61 సగటు, 154 స్ట్రైక్‌రేటుతో 741 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్నాడు. అయితే ఓపెనర్‌గా కోహ్లి ఓకే అని, కానీ రోహిత్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు రావడం సరైన ఆలోచన కాదని జాఫర్ ట్వీట్‌కు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుత ఫామ్ దృష్ట్యా రోహిత్ ఓపెనర్‌గా రావడమే కరెక్ట్ అని తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. కాగా, గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# టీమిండియా హెడ్ కోచ్‌గా ఆశిష్ నెహ్రా సరైనోడు: హర్భజన్ సింగ్

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

టీమిండియా నయా హెడ్ కోచ్ నియామకంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ కంటే మాజీ క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రాను ఎంపిక చేయడం ఉత్తమమని భజ్జీ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనుంది. దాంతోనే భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కొత్త హెడ్ కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికే దరఖాస్తు గడవు ముగియగా.. మొత్తం 3వేల అప్లికేషన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో చాలా వరకు ఫేక్ అప్లికేషన్స్ ఉన్నాయని జాతీయ మీడియా పేర్కొంది. భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సన్నీలియోన్, సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఫేక్ అప్లికేషన్స్ వచ్చినట్లు కథనాలు వచ్చాయి. మరోవైపు టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియామకం పూర్తయినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్ మీడియాకు తెలిపారు. ఇప్పటికే ఈ విషయంపై గంభీర్‌తో బీసీసీఐ సెక్రటరీ జై షా మాట్లాడరని చెప్పాడు. ప్రముఖ క్రిక్‌వెబ్ సైట్ సైతం ఈ వార్తలను ధృవీకరించింది. ఈ క్రమంలోనే టీమిండియా హెడ్ కోచ్ ఎంపిక గురించి ఓ వార్తా సంస్థతో మాట్లాడిన హర్భజన్ సింగ్.. తాను రేసులో లేనని స్పష్టం చేశాడు. ప్రస్తుతం తన కుటుంబాన్ని వదిలి వెళ్లలేనని, భవిష్యత్తులో అవకాశం వస్తే చూస్తానని చెప్పాడు. తన అభిప్రాయం ప్రకారం టీమిండియా హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రాను నియమిస్తే ఉత్తమని తెలిపాడు. టీమిండియా హెడ్ కోచ్ పదవి చేపట్టే వారు జట్టును ఒక్కతాటిపైకి తీసుకురావాలని, సమష్టి ప్రదర్శన చేసేలా కృషి చేయాలన్నాడు. ఆ పనికి ఆశిష్ నెహ్రా సరిగ్గా సరిపోతాడని అభిప్రాయపడ్డాడు. గంభీర్ కోచ్‌గా ఎంపికైతే జట్టులో గొడవలు జరిగే అవకాశం ఉందని హర్భజన్ సింగ్ పరోక్షంగా అభిప్రాయపడ్డాడు. 'టీమిండియా హెడ్ కోచ్ గురించి ప్రస్తుతం వస్తున్న కథనాలన్నీ పుకార్లు మాత్రమే. అయితే టీమిండియా హెడ్ కోచ్‌గా ఎవరూ వచ్చిన టీమ్‌ను ఒకతాటిపైకి తీసుకురావాలి. సమష్టి ప్రదర్శన కనబర్చేలా కృషి చేయాలి. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ లేదా ఆశిష్ నెహ్రా ఎవరికి అవకాశం వచ్చినా.. గతంలో పనిచేసిన వారికంటే అద్భుతంగా పనిచేయాలి. టీమిండియా హెడ్ కోచ్ రేసులో నేను లేను. కుటుంబాన్ని విడిచి అంత సమయం కేటాయించలేను. ప్రస్తుతం నాది చిన్నపిల్లలు ఉన్న కుటుంబం. వారికి నా అవసరం ఎంతో ఉంది. సరైన సమయం వచ్చినప్పుడు టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలు చేపడుతాను.'అని హర్భజన్ సింగ్ స్పష్టం చేశాడు.

# రోహిత్‌తో పాటు స్టార్ ప్లేయర్ ముంబైకు గుడ్‌బై!

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్



ఐపీఎల్-2024 ముగిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో నెగ్గి ముచ్చటగా మూడో సారి టైటిల్ సాధించింది. 2012, 2014 సీజన్లలోనూ కేకేఆర్ విజేతగా నిలిచింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఎవరూ ఊహించని సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్సీబీ అత్యధిక స్కోరు రికార్డు ఏకంగా మూడు సార్లు బద్దలైంది. సిక్సర్ల, సెంచరీ మోత మోగింది. ఈ సీజన్‌లో జట్టు ప్రదర్శనల పరంగానూ అనూహ్య ఫలితాలు చోటుచేసుకున్నాయి. అయిదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయాయి. సీఎస్కే జట్టులో గాయాల సమస్య ఉండగా, ముంబై జట్టుది విభిన్నమైన కథ. హార్దిక్ పాండ్యకు కెప్టెన్సీ బాధ్యతలు అందించడంతో ముంబై జట్టులో అంతర్గతంగా గ్రూపలు ఏర్పాడ్డాయని ప్రచారం జోరుగా సాగింది. మరోవైపు జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ ఈ సీజన్‌లో ముంబై ఘోర పరాజయాలు చవిచూసింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగింట్లోనే గెలిచింది. పాయింట్ల పట్టికలో అట్టుగున నిలిచింది. ఈ నేపథ్యంలో వచ్చే సీజన్‌కు జట్టులో ముంబై ఫ్రాంచైజీ భారీ మార్పులు చేయనుందని భావిస్తున్నారంతా. ముంబై ఏ ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటనే ఉత్కంఠ అందరిలో మొదలైంది. అయితే ముంబై జట్టులో రోహిత్ శర్మ కచ్చితంగా ఉండడని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. రోహిత్‌ను ముంబై ఫ్రాంచైజీ విడిచిపెడుతుందని, లేదా రిటైన్ చేసుకోవడానికి హిట్‌మ్యానే అంగీకరించడని ఆకాశ్ చోప్రా అన్నాడు. రోహిత్‌తో పాటు స్టార్ ఓపెనర్ ఇషాన్ కిషన్ కూడా ముంబై జట్టు వీడే అవకాశాలు ఉన్నాయని తెలిపాడు. "ఇషాన్ కిషన్‌ను వదిలేసే అవకాశాలు ఉన్నాయి. అతన్ని రిటైన్ చేసుకోరు. ఒకవేళ ఇషాన్‌ను జట్టులో ఉంచుకోవాలంటే రైట్ టూ మ్యాచ్ కార్డ్‌ను ఫ్రాంచైజీ ఉపయోగిస్తుంది. అంతే కానీ ఇషాన్ కోసం రూ. 15.5 కోట్లు వెచ్చించదు. ఇది చాలా ఎక్కువ" 'ఇక రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరఫున చివరి మ్యాచ్ ఆడేశాడని భావిస్తున్నా. రిటైన్డ్ కావాలని రోహిత్ ఆశించకపోవచ్చు లేదా రోహిత్‌ను ముంబై విడిచిపెట్టవచ్చు. ఏదేమైనప్పటికీ అతను మళ్లీ ముంబై జెర్సీ ధరించడని అనుకుంటున్నా. నా అంచనా తప్పు కావొచ్చు. కానీ రోహిత్ వచ్చే సీజన్‌లో ముంబైకు ఆడడని నాకు అనిపిస్తోంది" అని ఆకాశ్ చోప్రా అన్నాడు.



# పుష్ప-2...సూసేకి అగ్గిరవ్వ పాట విడుదల

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

శ్రేయా ఘోషాల్ గానంతో..దేవిశ్రీప్రసాద్ సంగీతం

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సీక్వెల్ 'పుష్ప 2' ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలోని తొలిపాట విడుదలై ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండగా.. ఇప్పుడు రెండో సాంగ్ కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి..' అంటూ సాగే కపుల్ సాంగ్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పుష్ప.. పుష్పరాజ్ .. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు.




## మహారాణిగా వస్తోన్న బాలీవుడ్ నటి కాజోల్




హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మహారాజ్ఞి'. చరణ్‌తేజ్ ఉప్పల పాటి దర్శకుడు. ప్రభుదేవా, సంయుక్త, నసీరుద్దీషా, జిషుసేన్ గుప్త, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సినిమాకు సంబంధించిన పాత్రలను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఈ టీజర్‌లో కాజోల్ యాక్షన్‌తో అదరగొట్టారు. హిందీతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## చూడబోతే వారంరోజుల్లోనే పెళ్లి చేసేలా ఉన్నారు

**సోషల్ మీడియా వార్తలపై జాన్వీ కపూర్ వ్యాఖ్య**



హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో తరచూ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో భాగంగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లిపై వచ్చిన రూమర్స్‌కు చెక్ పెట్టారు. 'ఇటీవల నా పెళ్లికి సంబంధించిన వార్తలు కొన్ని చదివాను. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు రాశారు. పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన రెండు, మూడు కథనాలు మిక్స్ చేసి అలా రాశారు. నాకు తెలియకుండానే వారంలో పెళ్లి కూడా చేసేలా ఉన్నారు. నేను ప్రస్తుతం కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నా' అని చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఇక ఇటీవల జాన్వీ పెళ్లిపై ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై పెట్టారు.మరోవైపు జాన్వీ తాజాగా సోషల్‌మీడియా వెబ్‌సైట్ రెడిట్(ఖీ।టటతిబి)లో యూజర్లతో చిట్‌చాట్ చేశారు. ఇందులో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన ఫన్నీ రిప్లై వైరల్‌గా మారింది. 'మనం డేట్‌కు వెళ్దామా? అది మంచి స్టోరీ అవుతుంది' అని ఓ యూజర్ అడగ్గా దానికి జాన్వీ సరదాగా స్పందించారు. 'నువ్వు గొడ్డలితో నరికి చంపేసే హంతకుడివి అయితే ఎలా?' అన్నారు. రెడిట్‌ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని జాన్వీ వెల్లడించారు. సోషల్ మీడియా అంటే భయమని ఈ 'దేవర' భామ తెలిపారు. జాన్వీ ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు తెలుగులోనూ రెండు సినిమాల్లో నటిస్తున్నారు.

## పుష్ప-2లో తృప్తి డిమ్రీతో ఐటమ్ సాంగ్

**మరో సీరియల్ ఉంటుందంటూ టాక్**

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్

పుష్ప-2 చిత్రం విడుదలకు ముందే అనేక సంచలనాలు వస్తున్నాయి. ఈ చిత్రంలో పాటలు శ్రేయాఘోషాలు పాడగా..ఐటమ్ సాంగ్ కోసం తృప్తి డిమ్రిని తీసుకుని వచ్చే ప్రయటత్నాలు సాగుతున్నాయని సమాచారం. మరో విశేషమేమంటే పార్ట్-3 కూడా ప్లాన్ చేస్తున్నారని టాక్. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'పుష్ప 2'.. గతంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'పుష్ప' సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా తెరకెక్కుతుంది. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగల్ రిలీజ్ చేశారు. పుష్ప.. పుష్ప.. అంటూ సాగే ఈ పాట ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. ఏకంగా 100 మిలియన్ వ్యూస్ సాధించింది. ఇదిలా ఉంటే బుధవారం ఈ సినిమా నుంచి సెకండ్ సింగల్ రిలీజ్ అయ్యింది. స్టార్ సింగర్ శ్రేయ ఘోషల్ పాడిన ఈ కపుల్ సాంగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది అని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో మేకర్స్ ఊహించని ట్విస్ట్ ఇవ్వనున్నట్లు సమాచారం. పుష్ప 3 కి సంబంధించి సమాచారం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమాలో అదిరిపోయే ఐటెం సాంగ్ కూడా ప్లాన చేస్తున్నారని టాక్ నడుస్తోంది. యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి ఈ సాంగ్‌లో ఆడిపాడనున్నారని వార్తలు వస్తున్నాయి. త్వరలోనే సుకుమార్ ఈ పాటను కూడా షూట్ చేసే అవకాశం ఉంది. అయితే పుష్ప-3 కూడా ఉంటుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు దాని గురించే అని టాక్. అల్లు అర్జున సరసన రష్మిక మందన్నా నటిస్తోన్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, అనసూయ తదితరులు కీలక



పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ

**నందమూరి బాలకృష్ణ వెల్లడి**

దివంగత నటుడు నందమూరి తారక రామారావు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించడంలో ఫుల్ బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109లో నటిస్తున్నాడని తెలిసిందే. అయితే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంపై మాత్రం ఎప్పుడు ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉన్నా.. క్లారిటీ మాత్రం మిస్సవుతుంది.

చాలా కాలంగా డైలమాలో ఉన్న అభిమానులకు మోక్షజ్ఞ ఎంట్రీ త్వరలోనే ఉండబోతుందంటూ క్లారిటీ ఇచ్చాడు బాలకృష్ణ. విశ్వక్‌సేన్ నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడని తెలిసిందే. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో నాకు మంచి అనుబంధం ఉన్న కొద్దిమందిలో విశ్వక్‌సేన్ ఒకరు. ప్రేక్షకులకు ఏదైనా కొత్తదనంతో కూడిన వినోదం అందించాలని ప్రయత్నిస్తుంటారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రేక్షకులకు పక్కా వినోదాన్ని పంచుతుందని విశ్వసిస్తున్నానన్నాడు. ఇండస్ట్రీకి త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, అడివిశేష్ లాంటి యాక్టర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని నేనెప్పుడూ మోక్షజ్ఞకు చెప్తుంటా. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నవతరం కథలను అందించేలా యాక్టర్లు తమను తాము మార్చుకోవాలని సూచించారు. ఆడియెన్స్ త్వరలోనే విశ్వక్‌సేన్, బాలకృష్ణ కాంబోను చూస్తానని.. దీని ప్రకటన కూడా త్వరలో ఉండబోతుందని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు.



## రేవ్ పార్టీ కేసులో నటి హేమకు మరోమారు నోటీసులు

హైదరాబాద్,మే29(అక్షరం న్యూస్



టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సీసీబీ (అఅః) నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మే 27 న వైరల్ ఫీవర్ వల్ల తాను విచారణకు రాలేనంటూ, కొంత సమయం కావాలని కోరుతూ బెంగుళూరు పోలీసులకు లేఖ రాసింది హేమ. దానిని పరిగణలోకి తీసుకున్న పోలీసులు మరోసారి హేమకు నోటీసులు జారీ చేశారు. మరి ఈసారి హేమ ఎలా స్పందిస్తారో చూడాలి. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పలువురు సెలబ్రిటీలతోపాటు నటి హేమ కూడా ఉందని టాక్ రావడంతో ఎలర్ట్ అయిన హేమ ఓ ఫేక్ వీడియో రిలీజ్ చేసి హైదరాబాద్‌లోనే ఓ ఫామ్‌హౌస్‌లో చిల్ అవుతున్నాని తెలిపింది. అయితే అక్కడున్న వారిలో హేమ కూడా ఉందని మాదక ద్రవ్యాలు సేవించిందని ఆ సాయంత్రానికే పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ఆమెను విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసిన సంగతి విధితమే!

## ట్రినిటీ విద్యార్థికి టిసిఎస్‌లో ఉద్యోగం



పెద్దపల్లి టౌన్ మే 29 అక్షరం న్యూస్: ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న సంజన టిసిఎస్ డిజిటల్ ఇఎల్ఎక్సఎల్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో పాల్గొనగా ఉద్యోగ అవకాశాలు పొందిన వారి జాబితా విడుదల చేయగా ఆ జాబితాలో సంజన ఉద్యోగ అవకాశం పొందినట్టు ఆఫర్ లెటర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సంజన ని పుష్పగుచ్చం అందజేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యాచరణలో ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా వారిలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగం పొందడమే లక్ష్యంగా ప్రస్తుతం జరుగుతున్న అప్డేటెడ్ టెక్నాలజీ పై శిక్షణ అందిస్తూ ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నారని ఈ సందర్భంగా టిసిఎస్ డిజిటల్ లో 7,00,000 రూపాయల జీతంతో ఉద్యోగం పొందిన సంజన ని కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి మరియు చైర్మన్ దాస ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ హెచ్ ఓడి స్వాతి అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు

## భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

**- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**



**కరీంనగర్/సైదాపూర్,మే29(అక్షరం న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు.మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్ రెడ్డి రాంరెడ్డి ప్రమాదవశాత్తూ మరణించగా భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల విలువైన చెక్కును నామినీ భార్య పద్మకి వారి కుటుంబసభ్యుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,పాక్స్ చైర్మన్ బిళ్ళ వెంకట్ రెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బారాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాయిత రాములు పోతరాజు సంపత్ లు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకటించి టీచర్స్ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టాలి

**- టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు**



**మహబూబాబాద్ /గార్ల /మే 29/అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించి ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో టి పి టి ఎఫ్ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన చేతుల మీదుగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెట్ లేకుండానే పదోన్నతులు ఇవ్వాలని. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వివిధ టీచర్స్ క్యాడర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విశ్రాంత టీచర్లకు బెన్ఫిట్ గ్రాండ్ వెంటనే విడుదల చేయాలని, మూతబడిన పాఠశాలలను తెరిపించాలని, విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను, సరఫరా చేయాలన్నారు. బడ్జెట్ కేటాయింపులు రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖకు 30 శాతం కేటాయించి విద్యాభివృద్ధికి మార్గం సుగమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి బాలాజీ నాయక్, రాములు నాయక్, సామా నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి..

**- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోటా ప్రేమ్**

**- తల్లాడ డిప్యూటీ తాసిల్దార్ వనీజ కి వినతి**



**ఖమ్మం/ తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోటా ప్రేమ్ కుమార్ తల్లాడ డిప్యూటీ తాసిల్దార్ వనీజ కి వినతి పత్రం.. అనుమతులు లేకుండా స్కూల్లో నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కోట ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా పాఠాలు నడుపుతూ కూడా వారులక్షల రూపాయలు ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారు. దీనివలన సామాన్య పేద తరగతి పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. ప్రభుత్వ నిబంధన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపును రద్దు చేయాలని కోరారు. 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పాలని విద్యా హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ వైరా డివిజన్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షులు వేమూరి అజయ్, పానుగంటి హేమంత్, కమిటీ సభ్యులు గణేష్, సాయి, చరణ్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాల విరమణకు ఆంజనేయ స్వాముల పాదయాత్ర

**- జై హనుమాన్ అంటూ తలుస్తూ ముందుకు అడుగులు**

**- రాత్రీ పగలు, ఎండను సైతం లెక్కచేయకుండా..**

**- అడుగడుగునా స్వాములకు దాతల సేవాభావం**



**కరీంనగర్ తిమ్మాపూర్ మే 28 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మే 29 న అర్ధ మండల దీక్ష తీసుకుని బుధవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాననికి స్వాముల పాదయాత్ర ద్వారా బయలుదేరినారు.ఈ నెల 31 న మాల దీక్ష విరమణ చేయయున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ గ్రామంలో రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు విరాజిల్లులని ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని మొక్కనుట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భక్తులు





**ఓదెల/పెద్దపల్లి మే 29(అక్షరం న్యూస్):** ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి బుధవారం అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండే కాకుండా రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు కోరుకున్న వారికి కొంగు బంగారం అయినా ఆ మల్లికార్జున స్వామిని దర్శించుకుని బోనాలు పట్నాలు కోడెను కట్టుట గండ దీపం అన్న సత్ర పుట్టు వెంట్రుకలు అర్చనలు అభిషేకాలు చేసి వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు.

అదేవిధంగా రోహిణి కార్తీ లో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటే తమ అనుకున్న కోరికలు నెరవేరుతాయి అని భక్తుల యొక్క నమ్మకం అందుకోసమే రోహిణి కార్తిలో చాలామంది ఆలయానికి వచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకుంటారు అదేవిధంగా సంతానం కాని వారికి కూడా స్వామివారి దయ చల్లని చూపుతో సంతానం కలుగుతుందని భక్తుల యొక్క నమ్మకం అదేవిధంగా ఆపదలో ఉన్న ఏ భక్తుకైనా మల్లన్న అంటే నీ భుజాన ఉన్న అని పలికే దేవుడని భక్తుల అపార నమ్మకం అందుకోసమే ఆ స్వామికి రోహిణి కార్తిలో ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని భక్తులు అంటున్నారు.

ఆలయానికి కొన్ని మౌలికమైన వసతులు కల్పించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సామూహిక మరుగుదొడ్లు గాని మహిళా భక్తులకు స్నానపు గదులు గాని లేవని వాటి ద్వారా మహిళా భక్తులకు చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుచున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ కలెక్టర్





**- జంతు చర్మాలతో దుర్వాసన వస్తున్న అంజనాపురం పాఠశాల**

**- అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల అలసత్వం పై అసహనం వ్యక్తం చేసిన అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్ /గార్ల /మే 29/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులపై మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అసంతృప్తి వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని అంజనాపురం, చిన్న కిష్టపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మంజూరు చేసిన నిధులతో విద్యుద్దీకరణ, నిరంతర నీటి సరఫరా, నిల్వ త్రాగు నీరు, తరగతి గదుల మరమ్మత్తులు పూర్తి చేయాలనీ అన్నారు. పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించిన మండల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. చిన్న కిష్టపురం పాఠశాలలో జరుగుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ జూన్ మొదటి తారీకు వరకు పనులు పూర్తి చేయాలనీ, అంజనాపురం పాఠశాలలో జూన్ ఐదవ తారీకు వరకు పూర్తి చేయాలనీ ఆదేశించారు. అంజనాపురం పాఠశాలకు ఎనిమిది లక్షల నలభై వేల రూపాయలు మంజూరు కాగా, రెండు లక్షలు ముందస్తుగా డ్రా చేసుకున్నారు, చిన్నకిష్టపురం పాఠశాలలో రెండు లక్షల నలభై వేలు మంజూరు కాగా యాభై వేలు డ్రా చేసుకున్నప్పటికి సకాలంలో పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జంతు చార్మాలతో అంజనాపురం పాఠశాల దురవాసన రావడంతో తక్షణమే పారిశుద్ధ్య పనులు చేయించాలని ఆదేశించారు. తక్షణమే, సకాలంలో పనులు పూర్తి చేయించాలని మండల అధికారులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ తోపాటు, ఎంపీడీఓ మంగమ్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )మే 29:** రాష్ట్రంలో రుతుపవనాలు తొందరగా వచ్చే అవకాశమున్నందున వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మండలంలోని వెల్ది, ఆశ్వరావుపల్లి గ్రామాలలో ఐకేపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజ్వాన్ భాషా షేక్ బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రుతుపవనాలు తొందరగా వచ్చే అవకాశమున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని నిర్వాహక లను ఆదేశించారు. రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిఎం రోజారాణి, డిఆర్డీవో మొగలప్ప, తహసీల్దార్ పి. యుగేందర్. ఐకేపి ఎపిఎం కె.సారయ్య. సిసిలు సంపత్, రీనావతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**- వర్షాకాలం లో వచ్చే కిటక జనీత వ్యాధులు ప్రలభకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...**

**- గర్భిణీ స్త్రీ లను సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలి....**

**- డాక్టర్ బి. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 29/అక్షరం న్యూస్:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములకలపల్లి, మన్నెగూడెం మరియు కురవిర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప్పరపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు,( సబ్ సెంటర్లు) సందర్శించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలోపు నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలను,ప్రోత్సహించాలని, మొదటి రెండు చెకప్ లు వైద్యాధికారితో పరీక్షలు చేయించాలని, మూడు నాలుగు చెకప్ లు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న గైనకాలజీ డాక్టర్ చే పరీక్షలు





చేయించుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే సేవల పైన ప్రజల లో అవగాహన కల్పించాలని, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ మన జిల్లాను ముందు వరుసలో ఉంచేలాగా కృషి చేయాలని, రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ముఖ్యంగా మలేరియా చికెన్ గునియా, ఫైలేరియా,డెంగు జ్వరాలు మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారం, కలరా, రక్త విరేచనాలు టైఫాయిడ్ మొదలగు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వేయించాలని, కోరడం జరిగింది. అదేవిధంగా సబ్ సెంటర్లో ఉన్న రికార్డులను పరిశీలించారు.ఎక్స్పెక్టెడ్ డేటాఫ్ డెలివరీ క్యాలెండర్లను మెయింటైన్ చేయాలని, ఐఇసి మెటీరియల్ సబ్ సెంటర్లో అవగాహన కల్పించే విధంగా పోస్టర్స్ అంటించాలని, ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్టులు టాబ్లెట్స్ డబ్బాలకు లేబులింగ్ చేయాలని, వైద్య సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, వైద్యాధికారి డాక్టర్ కవిత, డాక్టర్ దుర్గాభవాని, ఎం ఎల్ హెచ్ పీ లు రచన, ఆరోగ్య కార్యకర్త, రచన, రాఘవమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాత ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

**పెద్దపల్లి టౌన్ మే 29 అక్షరం న్యూస్ :** రక్తదానం ఆపదలో ప్రాణదానమని ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకు ఒకసారి రక్తదానము చేయవచ్చని తెలియచెప్పటానికి ప్రతి సంవత్సరం జూన్ 14 రోజున అంతర్జాతీయ రక్తదాన దినమును జరుపుకొంటాము. జిల్లాలోని ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారిని సన్మానించడం ఆనవాయితీ ఈసారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ వారు ఈ సంవత్సరం మే 31 వరకు 40 సార్లు కంటే ఎక్కువగా రక్త దానం చేసిన వారి నుండి ఒకరిని ఎంపిక చేసి హైదరాబాద్ రాజ్ భవన్ లో జరిగే కార్యక్రమంలో సన్మానించడానికి దరఖాస్తులను కోరుచున్నారు వారి రక్తదాన సమయంలో ఫోటోస్ ని పేపర్ క్లిప్పింగులను సంబంధిత రక్తదాన కేంద్రం వారి సర్టిఫికెట్లను సాధుల వెంకటేశ్వర్లు సెక్రెటరీ 9849890646 అంజనీకుమార్ జిల్లా కమిటీ మెంబర్ 9908974000, తూం రవీందర్ వైస్ చైర్మన్ 9849965411 మొబైల్ నెంబర్లకు వాట్సప్ ద్వారా మే 31 వరకు పంపించినచో ఎక్కువ సార్లు రక్తదానం చేసిన ఒకరిని హైదరాబాదులో సన్మానించడం జరుగుతుంది. కావున 40 సార్లకు మించి రక్త దానము చేసిన రక్త దాతలు పై కమిటీ సభ్యులకు వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ చైర్మన్ కావేటి రాజగోపాల్ కోరడమైనది.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి...



**మాదినేని రమేష్ఖమ్మం/ తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో శీలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతుల ఆశను ఆసరాగా చేసుకుని కొంతమంది దళారులు నకిలీ విత్తనాలను గ్రామాల్లో రైతులను మోసపూరిత మాయ మాటలతో అధిక దిగుబడులు వస్తాయని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు పట్టుబడిన నకిలీ విత్తనాల అమ్మకం దారులు చట్టాల్లోని లోపాలు ద్వారా వెంటనే బయటకు వచ్చి మళ్లీ నకిలీ విత్తనాల దందా కొనసాగిస్తున్నారని ఇటువంటి వారిని ప్రభుత్వం కఠిన చట్టాల శిక్షించాలని విత్తనాల ద్వారా నష్టపోయిన రైతులకు సంబంధిత కంపెనీల నుండి వారి ఆస్తులను జప్తు చేసి నష్టపోయిన రైతులకు అందించాలని కోరారు. రైతులను నష్టపోకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తాతాభాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమౌత మోహన్ రావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, ముచ్చంతల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత..



**ఖమ్మం /తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత. తమతో పాటు చదువుకున్న మిత్రుడు మృతి చెందడం తో అతని కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలనే దృక్పథంతో ముందుకు వచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లాడకు చెందిన 1988- 89 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థులు. ఇటీవల మరణించిన దగ్గుల జితేందర్ రెడ్డి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ద్వారా సేకరించిన .40000 ల మొత్తాన్ని నగదు రూపంలో బుధవారం తల్లాడలో మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ముందుగా మృతుని చిత్రపటానికి పూర్వ విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. జితేందర్ రెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మొక్క రాంబాబు, దగ్గుల కరుణాకర్ రెడ్డి, గుడిపల్లి నారాయణ, పోలూరి నాగేశ్వరరావు, కళ్యాణపు సంపత్ కుమార్, నంబూరి శ్రీనివాసరావు వరపర్ల రాంబాబు, బండారు జనార్దన్ రావు, నల్లగొండ శ్రీనివాసరావు కోపెల్లి అప్పారావు, షేక్ జానీ పాషా, పాలవెల్లి నాగయ్య, డి.ఎన్.రెడ్డి, కొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చిహ్నాం తుది రూపుపై ముఖ్యమంత్రి సమీక్ష



**జ్యోతి నగర్ మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర చిహ్నాం రూపొందిస్తున్న క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్షించారు. రాష్ట్ర అధికార చిహ్నాంపై సహచరులతో చర్చించారు. ఈ కార్యక్రమంలోహాజరైన కళాకారుడు రుద్ర రాజేశం,మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, నాయకులు అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నం శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు..పోరాటం,త్యాగాలను ప్రతిబింబించేలా రూపుదిద్దుకోనున్న రాష్ట్ర అధికారిక చిహ్నాం.

## జర్నలిస్టు తమ్మిశెట్టి వైద్యానికి రూ.10 వేల ఆర్థిక సహాయం...



**ఖమ్మం/తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో ఖమ్మంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో అపస్మారక స్థితిలో అడ్మిట్ అయ్యారు. ఆయన అనారోగ్య పరిస్థితిని దృష్టిలోఉంచుకుని టీయూడబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు తమ్మిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి,ఆయన సతీమణి రమాదేవికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.తమ్మిశెట్టి ఆరోగ్య పరిస్థితిపై అల్లం నారాయణ వాకబ్ అలాగే ప్రెస్ అకాడెమీ మాజీ చైర్మన్ టీయూడబ్ల్యూయుజె వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, జాయింట్ సెక్రెటరీ మేకల కళ్యాణ్ చక్రవర్తి తమ్మిశెట్టి ఆరోగ్య పరిస్థితిపై వాకబ్ చేశారు. జిల్లా నాయకత్వం హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి వెంకటేశ్వర్లు ఆరోగ్యం మెరుగు పడేలా చూసుకోవాలని కోరారు.

# ఎన్టిపిసి ఉద్యోగుల ప్రమోషన్‌లో జాప్యం చేస్తే సహించబోము

**- వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బాబర్**

**జ్యోతి నగర్ మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ పాలసీని జాప్యం చేయకుండా వెంట వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ఎన్టిపిసి వర్కర్స్ ఫెడరేషన్ ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు బాబర్ సలీం పాషా అన్నారు. బుధవారం ఒరిస్సా లోని కనిహా ఎన్టిపిసి ప్రాజెక్టులో జరిగిన ఐ ఎన్ టి యు సి ఏడవ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్టిపిసి ప్రాజెక్టులలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రమోషన్ పాలసీ అమలులో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఉద్యోగుల ప్రమోషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎన్ టి పి సి ఉద్యోగులు ప్రతిఏటా వందలాది మంది పదవి విరమణ పొందుతున్న కొత్త ఉద్యోగాల నియామకం లేక ఉన్న ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని అన్నారు, ఎన్టిపిసి లో కొత్త ఉద్యోగాల ఏర్పాటు ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, విద్యుత్ ప్లాంట్లలో పని స్థలాల వద్ద భద్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నారని భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, మహారత్న హోదా కలిగిన ఎన్టిపిసి లాంటి సంస్థలు కాంట్రాక్ట్ పనులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రైవేటీకరణ చేసేందుకు జరుపుతున్న చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా గల ఎన్ టి పి సి ప్రాజెక్టులకు చెందిన ఐ ఎన్ టి యు సి నాయకులతో పాటు గుర్తింపు యూనియన్ నేతలు వి కృష్ణయ్య రాజేశ్వర్ తో పాటు పలువురు పాల్గొన్నారు .



# పంట కాలువలు పునరుద్ధరణ చేయాలి...

**- సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/ వైరా మే 29 (అక్షరంన్యూస్):** వైరా:పంట కాలువలు పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం వైరా మండలం లో సోమవరం మైనర్ పంట కాలువలు రైతు సంఘం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొన్ని చోట్ల పంట కాలువలు నామ రూపాలు లేకుండా అడవిని సైతం తలపిస్తుంది అని అన్నారు గత రెండు సంవత్సరాలుగా సోమవరం చివరి ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయారని సత్వరమే కాలువలు పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనేక చోట్ల తూములు ధ్వంసం అయిన పరిస్థితి నెలకొంది అని అన్నారు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పంట కాలువలు పునరుద్ధరణ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు,సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, రైతు సంఘం నాయకులు హరి ,వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, చెరకు మల్లి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ బోనమెత్తిన ఎమ్మెల్యే..

**ఓదెల/ పెద్దపల్లి మే 29(అక్షరం న్యూస్):** గీత కార్మికుల ఆరాధ్య దైవమైన రేణుక దేవి బోనాల మహోత్సవంలో సాయంత్రం పాల్గొని బోనమెత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల గ్రామంలో మంగళవారం రాత్రి కల్లుగీత కార్మికుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ బోనాల పండగ ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకోవడం ఆనవాయితీ మంగళవారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తిన కళ్ళు గీత కార్మికులు, అంగరంగ వైభవంగా పంబలవారు జమటకం చప్పుడు అదేవిధంగా డప్పు చప్పుల మధ్య శివసత్తుల పూనకాలతో అమ్మవారి దర్శనం కోసం మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మ బోనాల తో పాటు బలిగంప ను రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ గుడికి చేరుకొని రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ మరియు కాలవ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ హాజరై రేణుక ఎల్లమ్మ బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా గౌడ కుల సభ్యులు అధ్యక్షులు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ చాలా మహిమగల దేవత అని ఆ తల్లి చూపులు అందరి మీద ఉండి వర్షాలు పుష్కలంగా పడి రైతులు మరియు ప్రజలంతా సుఖశాంతులతో ఉండే విధంగా అదే విధంగా గీతా కార్మికుల ఆరోగ్య దైవమైన అమ్మవారు గీతా కార్మికుల కుటుంబాలను వారి పిల్లలను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ . గౌడ సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి బోడ కుంటి చిన్నస్వామి ఆలయ చైర్మన్ ఐలు స్వామి గౌడ్ సంగం సభ్యులు ఓల్లాల శంకరయ్య మార్క సదానందం మాచర్ల కొమురయ్య మార్గ సతీష్ బండారి కుమార్ భూసారపు కనకయ్య నాగపురి రవి చింతం కుమార్ స్వామి శ్రీపతి శ్రీనివాస్ గౌడ సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు లక్ష్యసాధనతో కృషి చేస్తే విజయం సాధిస్తారు







**- జిల్లా అదనపు సెషన్ జడ్జి సాధన**

**జ్యోతి నగర్ మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బాలికలు మంచి భవిష్యత్తు కోసం లక్ష్యసాధనతో కృషి చేస్తే విజయం సాధిస్తారని కరీంనగర్ జిల్లా అదనపు సేసన్ జడ్జ్ డి సాధన అన్నారు, బుధవారం రామగుండం ఎన్టిపిసి లో సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో బాలిక సాధికారత మిషన్ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న శిబిరం సందర్శించి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఎన్టిపిసి చేపట్టిన బాలిక సాధికారత కార్యక్రమం ఎంతో విలువైనదని దీనిని శిక్షణ పొందుతున్న బాలికలు వినియోగించుకోవాలని కోరారు, పట్టుదలతో శిక్షణ పొందే బాలికలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ ఈడీ కేదారి రంజన్ పాండు, హెచ్ఆర్ఏజిఎం బీజయ్ కుమార్ సిక్ ధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు



# ఎన్టీపీసీలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర

**.జ్యోతి నగర్ మే 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామగుండం ఎన్టీపీసీలో హనుమాన్ మాల ధారణ భక్తులు భారీ ఎత్తున శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు, బుధవారం ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ హనుమాన్ దేవాలయం నుండి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్, మేడిపల్లి రోడ్డు, అన్నపూర్ణ కాలనీ తో పాటు పలు కాలనీలలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు పాడుతూ శోభాయాత్రని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ పూజారులు కందూరి గోపీనాథ్ అనిరుద్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు రామచంద్ర గౌడ్ కిషన్ రావు కేఎస్ఎన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు .



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609